వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
గురువారం 25, ఆగస్టు 2022 16 పేజీలు

## నేడు కేయూకు గవర్నర్



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24, ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్శిటీ 22వ స్నాతకోత్స వానికి తెలంగా ణరాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర్య రాజన్ ముఖ్య అతిథిగా విచ్చేస్తు న్నారు. ఉదయం రాజభవన్ నుంచి బయలుదేరి 10గంటలకు కాకతీయ యూనివర్శిటీ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. బ్రేక్‌ఫాస్ట్ అనంతరం 10.15గంటలకు యూనివర్శిటి ఆడిటోరియంకు చేరుకుని స్నాతకోత్సవంలో వివిధ విభాగాలకు చెందిన గోల్డ్‌మెడల్ అభ్యర్థులకు పీహెచ్‌డీ

2లో...

# ప్రభుత్వ ఆదాయానికి.. గండి!

## ప్రైవేటు విద్యాసంస్థల మాయాజాలం

**ప్రభాతవార్త, ప్రతినిధి వరంగల్ :** జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు నిధుల మాయాజాలాన్ని సృష్టిస్తున్నాయి. బ్లాక్‌మనీని వైట్ మనీగా చలామణీ చేస్తున్నారు. విద్యార్థుల నుంచి భారీగా వసూళ్లు చేసే ఫీజుల డబ్బును ఇతర వ్యాపారాలకు దారిమళ్లిస్తున్నారు. ఏడాదికి కోట్లాదిరూపాయలు పోగేసి ఆ సొమ్ములో పన్నుల రూపేణా ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బును చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. జిల్లాలో పలు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వైపులా విద్యను వ్యాపారంగా ఎంచుకొని కోట్లకు పడగలెత్తు తున్నారు. జీఎస్టీ సక్రమంగా చెల్లించటం లేదు. ఐటీ రిటర్న్స్‌కు చెల్లింపులు లేవు. ఒకరిద్దరు మినహా దాదాపు అన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వచ్చి న రాబడిని ఇతర పెట్టు బడులకు విని యోగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఇదేతంతు కొనసాగుతుంది.

ఐటీ అధికారులు బడా కాంట్రాక్టర్లు, ఇతర వ్యాపార కార్యకలాపాలకు పాల్పడే వారిపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తూ సోదాలు నిర్వహిస్తుంటారు. కానీ విచ్చలవిడిగా ఫీజులను పెంచుతూ లక్షలకు లక్షలు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడుతూ జిల్లాలో గల్లీకొక కళాశాలను, స్కూళ్లను ఏర్పాటు చేసుకొని భారీగా డబ్బులు వసూళ్ల చేస్తున్నారు. నియంత్రణ లేని వ్యవస్థలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సి ఉంటుంది. కానీ కొందరు రాజకీయ పలుకుబడి కల్గిన వ్యక్తుల చేతుల్లో పావులుగా మారుతున్న కిందిస్థాయి అధికారులు నోరు మెదిపే పరిస్థితి లేకుండా పోయింది. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫీజుల నియంత్రణకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు




- జీఎస్టీ, ఐటీ రిటర్న్స్ ఎగనామం
- చెల్లింపులు తక్కువ.. ఫీజుల వసూళ్లు ఎక్కువ
- ఫీజుల డబ్బులు ఇతర వ్యాపారాలకు దారిమళ్లింపు
- పన్నుల ఎగవేతదారులపై దాడులు చేస్తేనే దారికొస్తారు

2లో..



2లో..

### బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిది..

# సర్కార్ హత్యే

## సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

ప్రభాతవార్త, ప్రతినిధి, మహబూబాబాద్

బాసర ట్రిపుల్ ఐటిలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థి రాథోడ్ సురేష్ అత్మహత్యకు ప్రధానకారణం ప్రభుత్వమేనని, ఇది ముమ్మాటికీ సర్కార్ హత్యనేని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఆరోపించారు. సిపిఐ జిల్లా రెండవ మహసభ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లాకార్యర్శి బి విజయ్ సారధి అధ్యక్షతన ఓసి క్లబ్ అవరణలో జరిగిన బహిరంగ సభలో నారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ట్రిపుల్ ఐటిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు ఆందోళనలు చేసినా పట్టించుకోలేదన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఆందోళనలు చేపట్టామని 4వేలమంది విద్యార్థులు ఉంటే ల్యాబ్‌ట్యాపులు లేవని



# ఆశ్రమోన్నతపాఠశాల బాలికల ఆందోళన

- వార్డెన్ భర్త తమపై జులుం చేస్తున్నాడంటూ ఆరోపణ
- టిఫిన్ బహిష్కరించి బైఠాయించిన బాలికలు
- వసతిగృహాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్
- వార్డెన్ భర్త కానిస్టేబుల్‌పై వేటు



గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

తమకు మెనూ ప్రకారం ఆహారం అందించడంలేదని, వార్డెన్ భర్త తమపై జులుం ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తూ పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నతపాఠశాల విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. ఈమేరకు బుధవారం ఉదయం అల్పాహారాన్ని బహిష్కరించి పాఠశాల ప్రాంగణంలో బైఠాయించారు. విశయం తెలుసుకున్న ఎంపిడిఓ విజయలక్ష్మి,

2లో...






# ప్రభుత్వ ఆదాయానికి గండి

(మొదటి పేజీ తరువాయి..)

చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే చదువును కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

కోట్లకు కోట్లు డబ్బు పోగేసుకొని ఆ డబ్బును రియల్ ఎస్టేట్ వ్యాపారానికి లేదా బహుళ అంతస్థుల నిర్మాణాలకు, వడ్డీ వ్యాపారానికి కొందరు విద్యావేత్తలు వాడుతున్నట్లు తెలుసు_ంది. కానీ విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, బస్సు డ్రైవర్లకు, విద్యాసంస్థలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బందికి బ్యాంక్ ఎక్కౌంట్ ద్వారా జీతాలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని విద్యాసంస్థలు సిబ్బందికి భారీగా జీతాలు చెల్లిస్తున్నట్లు వారి ఖాతాలో కొందరు అతితెలివిగా జీతాలు జమ చేస్తున్నారు. వాటిల్లో కొంత సొమ్ము తిరిగి ఆ సంస్థకు నెలనెలా చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడికి నెలసరి రూ.10వేలు జీతం ఇస్తుండగా, ఎకౌంట్‌లో రూ.25వేలు పైచిలుకు జీతం వేస్తున్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు. మరికొందరు ఐతే ఏకంగా బ్యాంక్ ఎకౌంట్‌తో సంబంధం లేకుండానే సిబ్బంది అందరికీ అతి తక్కువ జీతాలను నగదు రూపంలో చెల్లింపులు చేస్తున్నారు. విద్యాసంస్థ నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా తప్పుడు లెక్కలు చూపిస్తున్న సంబంధిత వ్యక్తులపై దాడులు నిర్వహించాల్సిన అవసరం అనివార్యమవుతుంది. తప్పుడు లెక్కలు చూపిస్తూ చెల్లింపుల్లో కోతలు విధిస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఆడిందే ఆటగా, పాడిందే పాటగా బ్లాక్‌మనీ దందాను కొనసాగిస్తున్న కొందరు విద్యావ్యాపార వ్యక్తుల పట్ల యంత్రాంగం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### కోట్లకు కోట్లు ఎలా వస్తున్నాయి..?

జిల్లాలో గల్లీకొక విద్యాసంస్థను అడ్డదారుల్లో ఏర్పాటు చేసుకొని అమాయక విద్యార్థులే డబ్బు ఉత్పత్తి కేంద్రాలుగా మలుచుకొని అందినకాడికి దండుకుంటున్న కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, మేధావులు వేడుకుంటున్నారు. వేలాదిమంది విద్యార్థులను విద్యాసంస్థలో చేర్పించుకొని ఫీజుల రూపంలో, భోజనాలు, వసతి సౌకర్యాలు, ట్యూషన్ ఫీజులు, కంప్యూటర్ ల్యాబ్ ఫీజులు, యూనిఫామ్, టెక్ట్స్ బుక్స్, బెల్ట్, టైలు, షూస్, బస్‌ఛార్జీలు, మినరల్‌వాటర్‌కు ప్రత్యేక ఛార్జీలు, వేడినీళ్లతో స్నానం చేస్తే వాటికి ప్రత్యేక ప్యాకేజీతో వసూళ్లు, ఉదయం తినే టిఫిన్‌లో కూడా ధరను నిర్ణయించి అడ్డగోలుగా డబ్బును వసూళ్లకు పాల్పడుతూ కోట్లకు కోట్లు పోగేసుకుంటున్నారు. కొందరు విద్య వ్యాపారవేత్తలు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని వారికి ఎంతో కొంత చెల్లించుకుంటున్నామని, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులకు, వారి సిబ్బందికి నెలవారీ మామూళ్లు చెల్లిస్తున్నామని ఇక తమవైపు చూసే వారే లేరని తమను ప్రశ్నించే వ్యవస్థలే లేవని ధీమాతో ఉన్నట్లు తెలుస్తుంది. తప్పుడు లెక్కలు, తప్పుడు డాక్యుమెంట్లు, తప్పుడు రిటర్న్లు దాఖలు చేస్తూ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు.

తమకు వచ్చే సొమ్ము తక్కువగా వస్తుందని, ఖర్చులు కూడా లేవని సిబ్బంది తక్కువగా ఉన్నారని వేతనాలు అంతంతమాత్రంగానే చెల్లించే స్థాయిలో ఉన్నామని కల్లబొల్లికబుర్లు చెపుతూ తప్పుడు డాక్యుమెంట్లను సమర్పిస్తున్నట్లు అధికారులే వాపోతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### క్షేత్రస్థాయిలో దాడులు చేస్తేనే దారిలోకి వస్తారు...

ప్రస్తుతం విద్యాసంస్థలు చూపించిన లెక్కలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సంస్థలోకి వెళ్లి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జీఎస్టీ కానీ, వారి సొమ్ములో చెల్లించాల్సిన ఐటీ రిటర్న్లు గానీ సక్రమంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తే చాలు వీరి బండారం బయటపడక మానదు. కొన్ని విద్యాసంస్థలు కొంతలో కొంత నిబంధనలను పాటిస్తున్నప్పటికీ మరికొందరు మాత్రం బరితెగించి బాకీలు కూడా ప్రభుత్వానికి చెల్లించటం లేదు. ఇతర వ్యాపారాలకు విద్యార్థుల సొమ్ము వినియోగిస్తున్న అంశాన్ని పసిగట్టి కోట్లాది రూపాయలతో భవనాలు, అపార్ట్‌మెంట్లు, ప్లాట్ల అమ్మకాలు, కొనుగోళ్లు, డబ్బును గిరిగిరి రూపంలో వడ్డీకి నడుపుతున్న వ్యక్తులను గుర్తించి దాడులు నిర్వహిస్తే ఇటు విద్యావ్యవస్థ గాడిలో పడటమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం కూడా సకాలంలో సమకూరుతుంది. రాష్ట్రం ఇప్పటికే అప్పులపాలు కాకుండా ఇటువంటి పన్నుఎగవేతదారుల భరతం పట్టేందుకు యంత్రాంగం ముందుకు కదలాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

---

# బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిది సర్కార్ హత్యే

(మొదటి పేజీ తరువాయి..)

గదులు లేవని బోదించేవారు లేరని చివరికి వైస్ చాన్స్‌లర్ కూడా లేరని ప్రస్తుతం తాత్కాలికంగా ఒకరి నియమిస్తే ఈ విద్యార్థుల సమస్యలు చిల్లీవని అనడం ఏమిటని మండి పడ్డారు. మెస్స్ కాంట్రాక్టులు అధికారపార్టీకి చెందిన మంత్రి ఎమ్మెల్యేల ఆధీనంలో ఉండి వీరికే ప్రత్యక్ష సంబందాలు ఉండటంతో బారి అవినీతికి తెరలేపారని ముక్కుపచ్చలారని విద్యార్థి చావుకు మేనేజ్‌మెంటు అదేవిధంగా ఈ ప్రభుత్వమేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతీరుపై కూడా నారాయణ మండి పడ్డాడు. విభజన చట్టంలో పొందుపర్చినవాటిని అమలు చెయ్యాల్సిన బాద్యత కేంద్రంపై ఉందని ఎపిలో పోలవరం తెలంగాణాలో బయ్యారం స్టీల్ ప్యాకర్లి కాజీపేట కోచ్ ప్యాక్టరీలను నిర్మించాల్సి ఉండగా అమలు చెయ్యడంలేదని రాష్ట్రప్రభుత్వం కూడా అందరికి కలుపుకుని పోయి సరైనరీతిలో అందోళనలు చేసి వత్తిడి పెంచేవిదంగా కార్యచరణ చేపట్టలేదని అరోపించాడు. డ్రగ్స్‌కు అడ్డాగా గుజరాత్ యేనని అదానియే నడుపుతున్నాడని ప్రదానంగా సముద్రం ద్వారానే ఈ డ్రగ్స్ జోరుగా నడుస్తుందని తెలిపారు దేశంలో అన్ని పరిశ్రమలను ప్రయివేట్ పరంచేసి అదాని, అంబానిఅకు కట్టబట్టె పనిలోనే మోడి ఉన్నాడని మోడికి పాలన తెలియదని హిందు సాంప్రదాయం ప్రకారం చేసుకున్న బార్య ఇష్టంలేకపోతే విడాకులైన ఇవ్వాలి లేదంటే కాపురమైనా చెయ్యాలి కాని మోడి విడాకులు ఇవ్వలేదు కాపురం కూడా చెయ్యలేదు అలాంటి వ్యక్తి ఏమి పాలన చేస్తాడని అన్నారు. మునుగోడులో టిఆర్ఎస్‌కు ఎందుకు మద్దతు ఇస్తున్నామో అనేవిషయం రాష్ట్రకమిటి స్పష్టం చేసిందని మోడికి కెసిఅర్‌కు దోస్తి ఉన్నప్పుడు ఏమో కెసిఅర్ మంచోడు ఇప్పుడు వ్యతిరేంచడం తో కెసిఅర్ చెడ్డోడు అయ్యిడాఅని ప్రశ్నించాడు. కెసిఅర్ బిజెపి వ్యతిరేక శక్తులతో కలిసి నడిస్తేనే మంచిందని ఉమ్మడగా అందరు కలిసి బిజెపిని సాగనంపాలన్నారు. ఈ సభలో ఇంకా కొత్తగూడెం మాజీఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ల పల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతుసంఘం అద్యక్షులు తమ్మెర విశ్వేశ్వరరావు, అజయ్‌సారది, పగడాలదేవయ్య, వల్లుసుదాకర్ సాంబలక్ష్మి, ఫాతిమా తదితరులు ఉన్నారు. సభకు ముందు పట్టణంలో బారీప్రదర్శన చేపట్టారు.

### శవాలపై కూడా జిఎస్‌టి

బిజెపి ప్రభుత్వంకు మంచి చెడు అనేది లేదు దోచుకోవడమే తన ఎజెండా మార్చుకుని అన్నింటిపై జిఎస్‌టిని వేసి పేద మద్యతరగతి ప్రజలపై ఈ పన్నులు వేస్తుందని చివరికి చనిపోయిన శవాలను కూడా వదలిపెట్టడంలేదని అరోపించాడు. శవాలమీదకూడా 18 శాతం జిఎస్‌టి వేస్తుందంటేనే ఈ ప్రభుత్వం ఎవ్వరిపక్షాన ఉందో అర్దం చేసుకోవాలని కేవలం అదాని అంబానిలకు దోచిపెట్టడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నది జిఎస్‌టి లేనిది ఏమిటో చెప్పాలని అన్నారు. ప్రజలు బిజెపి అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విదానలపై ఉద్యమించాల్సి అవసరం ఉందనిఅన్నారు.

---

# ఆశ్రమోన్నతపాఠశాల బాలికల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, ఎటిడిఓ భాస్కర్‌లు హుటాహుటిన ఆశ్రమోన్నతపాఠశాలకు చేరుకొని విద్యార్థినులతో మాట్లాడారు. వసతిగృహ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, తమకు మినరల్ వాటర్ ఇవ్వడానికి ఇబ్బంది పెడుతున్నారని, వార్డెన్ భర్త హాస్టల్‌లోకి వచ్చి పెత్తనం చెలాయిస్తు తమపై జులుం ప్రదర్శిస్తున్నాడని వారి ముందు బాలికలు ఆరోపించారు. తమకు సక్రమంగా మెనూ ప్రకారం ఆహారం అందించకుండా బియ్యం అక్రమంగా అమ్ముకుంటున్నారని, ఉన్నతాధికారులు వచ్చి తమ సమస్యను పరిష్కరించేంత వరకు తమ ఆందోళన విరమించేదిలేదని కరాఖండిగా చెప్పారు. వారిని శాంత పరచేందుకు స్థానిక అధికారులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఈలోగా విద్యార్థినుల ఆందోళన



వ్యవహారాన్ని సోషల్‌మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి సత్యవతిరాథోడ్ జిల్లా అధికారులను వెంటనే అప్రమత్తం చేసారు. ఈక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్ ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించారు. ఆందోళన చేపట్టిన బాలికలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వసతిగృహంలో జరుగుతున్న వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారిని బుజ్జగించి ఆందోళనను విరమింపజేసారు. బాలికలకు అందిస్తున్న మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వారితో కలిసి భోజనం చేసారు. ఇదిలా ఉండగా స్థానికంగా ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వార్డెన్ భర్తపై ఆశ్రమోన్నతపాఠశాల బాలికలు చేసిన ఆరోపణల నేపథ్యంలో ఆశాఖ ఉన్నతాధికారులు ఆయనపై బదిలీ వేటు వేసినట్లు తెలిసింది. కాగా తమ నివేదికను కూడా ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఎటిడిఓ భాస్కర్ తెలిపారు. అదేరోజు సాయం త్రం ఆ శ్రమోన్నతపాఠశాలను సందర్శించిన ఎస్ఐ సతీష్‌గౌడ్ విద్యార్థినులతో మాట్లాడారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివుకోవాలని కోరారు.

---

# నేడు కేయూకు గవర్నర్

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యర్థులకు గోల్డ్‌మెడల్, పీహెచ్‌డీ పట్టాలను అందచేస్తారు. 12.45గంటల వరకు స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుంచి తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరుతారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సందీప్‌శర్మ కీలక ఉపన్యాసం చేస్తారు. యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ బైరి వెంకట్రామిరెడ్డి, ఇతర కమిటీకు చెందిన అధ్యాపకులు పాల్గొంటారు. బుధవారం రోజున స్నాతకోత్సవానికి సంబంధించిన రిహాల్సర్‌ని ఉపకులపతి ఇతర కమిటీ మెంబర్లు పూర్తిచేశారు.

# సకాలంలో పంటరుణాలు అందించాలి

## కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం ప్రభాతవార్త :*



రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం డిఆర్డీవో కార్యాలయపు సమావేశ మందిరంలో సెర్ప్, డీపీఎం, ఏపీఎంలు సీసీలతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు క్రెడిట్ ప్లాన్, రుణాలు రికవరీ బ్యాంకర్లతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉల్వనూరు ప్రజలకు బ్యాంక్ సేవలు అందుబాటులో తెచ్చేందుకు నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయాలని ఎల్డీఎంకు సూచించారు. పంటల సీజన్ ప్రారంభమైనందున అర్హులైన రైతులకు పెట్టుబడి రుణాలు అందజేయాలని అన్నారు. నిరుద్యోగ యుతవతకు ఉపాధి అవకాశల కల్పనకు బ్యాంకర్లు సహకారం అందించాలని అన్నారు. స్త్రీనిది రుణాలు సకాలంలో మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో మధుసుదన్ రాజు, ఉద్యాన అధికారి మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎల్డీఎం శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముత్యం, సెర్ప్ సిబ్బంది, డీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి పిఎస్‌పిడి సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ : ఎమ్మెల్యే

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:*

భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం పట్టణం గవర్నమెంట్ హైస్కూల్‌లో బుధవారం ఐటిసి పిఎస్‌పిడి సారపాక వారి చేయూతతో పిల్లలకు అందుబాటులోకి వచ్చిన లెనోవా లాప్‌టాప్‌ల కంప్యూటర్ రూమ్‌ను ప్రారంభించడం జరిగింది, అదేవిధంగా పిల్లలకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, భోగాల శ్రీనివాసరెడ్డి, పిలక రమణారెడ్డి, సరెళ్ల వెంకటేష్, రవీందర్ రెడ్డి, తెల్లం నరేష్, ఉబ్బ వేణు, రాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బంగారుపతక విజేత వందనను అభినందించిన మంత్రి తన్నీరు హరీష్‌రావు

*కొత్తగూడెంస్పోర్ట్స్ ఆగష్టు 24 ప్రభాతవార్త*

మెదక్ జిల్లాలో జరుగుతున్న 8వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎ.వందన షార్ట్‌పుట్‌లో బంగారుపతకం సాధించింది. బుధవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు బంగారు పతకాన్ని అందించి వందనకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, అథ్లెటిక్స్ కోచ్ దుంపల మల్లిఖార్జున్‌రావు, సుష్మభాయ్ మన్విత అభినందనలు తెలియజేశారు.

# యువతి మృతికికారణమైన ఇద్దరి అరెస్ట్

**దామెర, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండలంలోని ల్యాదెళ్ల గ్రామానికిచెందిన ఓయువతి పట్ల లైంగికంగా వేధిస్తూ ఫోటోలు, వీడియోలు వైరల్‌చేయడంతో యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్సపొందుతు మృతిచెందింది. ఈసంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ల్యాదెళ్లగ్రామానికిచెందిన ఓ యువతి తన స్నేహితుడైన అదే గ్రామానికిచెందిన సంగాలసాయితో చనువుగా ఉన్న సమయంలో ఫోటోలు,వీడియోలు తీయగా ఆ యువతి వాటిని తొలగించాలని కోరినా సాయి తొలగించకుండా నమ్మించి వాటిని తన స్నేహితుడైన అదే గ్రామానికిచెందిన తాళ్ల ప్రణయ్ ఢిల్లీలో ఉంటున్న అతడికి పంపించడంతో యువతిని ప్రణయ్ లైంగికంగా వేధించి తాను చెప్పినట్లు చేయకపోతే వైరల్ చేస్తానని బెదిరించడంతో సదరు యువతి ఈనెల 18న పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించగా ఈనెల 21యువతి తల్లి పిర్యాదు మేరకు ఎస్ఐ హరి ప్రియ కేసునమోదు చేయగా రూరల్ సీఐ బి.శ్రీనివాసరావు కేసు దర్యాపుచేస్తున్న క్రమంలో 22న యువతి మృతిచెందినట్లు తెలిపారు. యువతిని లైంగికంగా వేధించిన తాళ్లప్రణయ్, సంగాల సాయిలు పరారీలో ఉండగా సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారిని బుధవారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసువిషయంలో అత్యంత ప్రతిభ కనబరిచిన పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, దామెర ఎస్ఐ హరి ప్రియ, శాయంపేట ఎస్ఐ వీరభద్రరావును పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య అభినందించారు. కాగా, ల్యాదెళ్ల గ్రామంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ల్యాదళ్ల గ్రామస్తులు సంయమనం పాటించాలని, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరూ చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవద్దని, ఎప్పుడైనా ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు చెప్పి వారి సహాయం తీసుకోవాలని కోరారు.

# గోపాల్‌నగర్ సర్పంచ్‌పై డీపీవోకు ఫిర్యాదు

**బచ్చన్నపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** గోపాల్‌నగర్ గ్రామపంచాయతీ సర ్పంచ్‌పై అనర్హత వేటువేయాలని జనగామ డీపీవోకు మాజీసర్పంచ్ పస్తం ధర్మయ్య ఫిర్యాదు చేశారు. గోపాల్‌నగర్ రగామపంచాయతీ సర్పంచ్ పర్వతం మధుప్రసాద్ అనే వ్యక్తి 2019లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా తనపై 240మెజారిటీ ఓట్లతో ఎన్నికైనాడని, తాను రెండవ స్థానంలో ఉన్నట్లు ధర్మయ్య తెలిపారు. కాగా, ఇప్పుడు సర్పంచ్ మధుప్రసాద్ ముగ్గురు సంతానం కలిగి ఉన్నాడని, మొదట కుమార్తె పర్వతం అవంతిక, రెండవ కుమారుడు పర్వతం అభిరామ్ చరణ్, ఏప్రిల్ 22, 2022న బచ్చన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మూడవ సంతానంలో కుమారుడు జన్మించాడు. ముగ్గురు పిల్లలు ఉన్న మధుప్రసాద్ అనే వ్యక్తి గ్రామచట్టం ప్రకారం సర్పంచ్‌గా అనర్హుడని, ప్రభుత్వం వారిపైన విచారణ చేసి మధుప్రసాద్‌ను గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తొలగించి రెండవస్థానంలో ఉన్న తనను సర్పంచ్‌గా ప్రకటించి గ్రామపంచాయతీ సర్పంచ్ బాధ్యతలు అప్పగించాలని ధర్మయ్యకోరారు.



# నేరాలు-దారుణాలు

## నలుగురు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు

### ఎస్సై పత్తిపాక జితేందర్

**నెల్లికుదురు,ఆగష్టు 24,ప్రభాతవార్త** యూరియాను మత్తు పదార్ధం అని నమ్మించి అమ్మడానికి సిద్దమైన నలుగురు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...1) నెల్లూరు జిల్లా గూడురు మండలం తోటపల్లికి చెందిన పోలూరి ప్రసాద్ 2) ఒంగోలు జిల్లా మారుతీ అపార్టుమెంట్ దరవారితోటకు చెందిన కొల్లం సునీల్ 3) నెల్లూరు జిల్లా కొవ్వూరుకు చెందిన శంకరం రాము 4) నెల్లూరు జిల్లా కొవ్వూరుకు చెందిన ఎస్ కె అబిద్‌లు మంగళవారం 23వ తారీఖున మండలంలోని పార్వతమ్మగూడెం స్టేజీ వద్ద యూరియాను మత్తుమందుగా విక్రయిస్తున్న క్రమంలో పోలీసులు పె ంరటోలింగ్ చేస్తుండగా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు,పోలీసులు వెంకన్న,చంద్రారెడ్డిలు సదరు వ్యక్తులను పట్టుకున్న క్రమంలో గురువారం వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి,అరెస్టు చేసినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాధంలో వ్యక్తి మృతి

**నర్సంపేట, ఆగష్టు 24,ప్రభాతవార్త**



మండలంలోని ఏనుగల్‌తండాకు చెందిన బానోతు భద్రు అనేవ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన బుదవారం జరిగింది. స్థానిక ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం బానోతు భద్రు రాజుపేట వద్ద మిల్లులో పనిచేయడానికి వెళుతుండగా హనుమాన్‌తండా దుర్గమ్మతల్లి మూలమలుపు వద్ద ఉన్న ఎల్లో బోర్డుకు తనకు తానే డీకొని పడ్డాడు. భలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బీజేపీ నాయకుల అరెస్టు

**జఫర్‌గడ్, ఆగస్టు24, ప్రభాతవార్త:** బీజేపీ పార్టీకి చెందిన బొజ్జుపల్లి సుభాష్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు మండలకేంద్రంలో దీక్ష చేపట్టాలని వారి కార్యకర్తలు పదిమందితో కలిసి ఉప్పుగల్‌న ఉంచి జఫర్‌గడ్‌కు వస్తున్నారనే సమాచారంతో జఫర్‌గడ్ పోలీసులు ముందస్తుగా బీజేపీ నాయకులను అరెస్టుచేశారు. అనంరతం పోలీస్‌స్టేషన్‌కు తరలించి తరువాత వారిని సొంత పూచికత్తుపై విడుదల చేయడం జరిగిందని ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**ఐనవోలు,ఆగస్టు24,ప్రభాతవార్త** అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న బుధవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వనమాలకనపర్తి,కక్కిరాలపల్లి,పంతిని గ్రామాల్లో తొమ్మిది ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ఉన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నెక్కొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త** మండలంలోని పెద్దకోర్పోలు గ్రామానికి చెందిన గైరాజు వారం రోజుల క్రితం కుటుంబ సభ్యులతో ఆత్మ హత్య చేసుకోగా తనతో చదువుకున్న 2005-2006వ పదో తరగతి స్నేహితులు అందరు కలిసి తోచిన సహాయం చేసి మృతిచెందిన రాజు కూతురు శాన్వి పేరు మీద 60 ఫిక్స్‌డు డిపాజిట్‌చేశారు. ఉపాధ్యాయులు కూడా తోచిన సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎండి సద్దాం, ఎం.రంజిత్‌కుమార్, రఘు, రాజు, అనిల్, రాము, దేవేందర్,సందీప్ రాజశేఖర్, రవి, అశోక్, శ్రీను, నవీన్, అక్బర్, రాజు, సిందూజ, రాధిక, జ్యోతి, శిరీష, గౌతమి, రజిని తదితరులున్నారు.

# పంటల నమోదు త్వరగా పూర్తి చేయాలి

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త** రైతుల సాగు పంటల నమోదును త్వరగా పూర్తి చేయాలని డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ అధికారి గోవిందు అన్నారు. మండలంలోని మల్లంపల్లి, వెంకటాపురం గ్రామాల్లో బుదవారం పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఇవోలు పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. పీఎంఓ కిసాన్ ఈకెవైసి నమోదును త్వరగా చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో దయాకర్, టెక్నికల్ ఏవో శశికుమార్, ఎఇవోలు మధు, రాజేష్, రైతులు, నాగెల్లి నర్సింహారెడ్డి, జంగిలి రవి తదితరులు ఉన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..



**ఐనవోలు,ఆగస్టు24,ప్రభాతవార్త** రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని నలుగురు తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలోని పంతిని గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది.ఎస్సై గుగులోతు వెంకన్న,స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి రవికుమార్ వరంగల్ నుండి సొంత గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తున్న క్రమంలో అతివేగంగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.కాగా క్షతగాత్రుడు నాంపల్లి రవికుమార్ బామ్మర్ది కాత అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పీడీఎస్ బియ్యం స్వాధీనం

**ఐనవోలు,ఆగస్టు24,ప్రభాతవార్త** అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న బుధవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో శారద పౌల్ట్రీఫార్మ్ వద్ద ప్రజా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం నిల్వ చేశారని నమ్మదగిన సమాచారం మేరకు ఫౌల్ట్రీఫార్మ్‌లో సోదాలు చేసి ఏడు క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమ పీడీఎస్ బియ్యం నిల్వ చేసిన సదరు వ్యక్తి మిరియాల ధనుంజయపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కేతిరెడ్డి జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని గొర్లవీడు గ్రామంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని అమృత వర్షిణి వృద్ద ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఇర్ఫానీ, నాయకులు గాజుల రవీందర్, బైరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, వేల్పుల దేవేందర్, సదానందం, భూక్య శ్రీరాం నాయక్ పాల్గొన్నారు.

# యుపీఎస్‌సీ ఉచితకోచింగ్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త:** టీఎస్ఎస్‌సీలో యుపీఎస్‌సి(సీఎస్ఎటి-2023) ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎస్.కోర్నెలియస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్ఎస్‌సీలో యుపీఎస్‌సి(సీఎస్ఎటి-2023) ఉచిత కోచింగ్ ప్రోగ్రాం యొక్క సివిల్ సర్వీసెస్ అప్టిట్యూడ్ టెస్టలలో ప్రవేశంకోసం జనగామ జిల్లాకు చెందిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, పీడబ్ల్యుడీ అభ్యర్థులకు చెందిన అర్హులైన ఏదైనా జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీ అభ్యర్థులనుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు ఈనెల 24నుంచి వచ్చేనెల సెప్టెంబరు 7వ తేదీలోగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌స్టడీసర్కిల్.సివో.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## గణేష్‌విగ్రహ తయారీదారులను కలిసిన ఉత్సవకమిటీ సభ్యులు

**జనగామ, ఆగస్టు24, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం గణేష్ విగ్రహ తయారీ దారులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు గణేష్ ఉత్సవసమితి జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా విగ్రహతయారీ దారులకు అండగా ఉంటామని సంఘీభావం తెలియచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కార్యదర్శి బచ్చుబాలనారాయణ, పట్టణ అధ్యక్షులు గుణిగంటి రామకృష్ణ, కార్యదర్శి సత్యం, రంగా నర్సింగరావు, గుజ్జుల కుమారస్వామి, గణేష్ వివిధ మండపాల వారు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలో తూర్పాటి మల్లేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుని కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారితో పాటు టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, చీమల వంశీ తదితరులు ఉన్నారు.




## సల్లంగ సూడు తల్లీ...!

### -పరకాలలో భోనమెత్తిన మహిళలు

పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను బుదవారం పరకాల పట్టణ, మండల ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. డప్పుచప్పుళ్ల.... శివసత్తుల సిగాలు... తీన్మాం



నృత్యాల మధ్యసాంప్రదాయ వస్త్ర దారణల్లో మహిళలు తలపై భోనాలు ఎత్తుకొని ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లకు భోనాన్నిసమర్పించారు. పాడిపంటలను, పిల్లాపాపలను సల్లంగాసూడు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణ మహిళలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ సంస్కకృతిసాంప్రదాయాలకు ప్రతీక భోనమని, పరకాల ప్రాంత సస్యశ్యామలం కావాలని మహిళలు అమ్మవారిని వేడుకున్నారన్నారు.

## సమాజానికి మార్గదర్శకులు రచయితలే

### తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహఅధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి

పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త



సమాజానికి మార్గదర్శకులు, రచయితలు మాత్రమే అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహా అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశము అన్నారు. స్థానికంగా వారు మాట్లాడుతూ ఒక్క సిరా చుక్క లక్ష మెదల్లను కదలిస్తుందని, ప్రతి రచయిత నిత్యం వివిధ ప్రతికలకు సమాజాన్ని జాగృతం చేసే రచనలు చేసి సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పత్రికలు సమాజానికి వెలుగు దెవ్వలు అని ప్రతి పత్రిక పాటకుల, రచయితలు వ్యాసకర్తల కోసం పేజీనీ కేటాయించడం జరిగిందని, తమ సంఘం ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా తమ సభ్యులు అనేక వ్యాసాలు రాసి ప్రజల, పాటకుల ఆధరాభిమానములు పొందడం గిర్వించదగిన విషయం అన్నారు. సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలనుకునే వారు 9848445134కి సంప్రదించాలని అన్నారు.

## ఉన్నత విద్యకు పేదరికం అడ్డుకాదు

రాయపర్తి, ఆగస్టు 24,ప్రభాతవార్త

ఉన్నత విద్యకు పేదరికం అడ్డుకాదని ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవి, రావుల భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతి విద్యార్థిని, విద్యార్థులకు కెరీర్‌గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్‌పై కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. విద్యుర్థుల చదువుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి మధుకర్, ఉపాధ్యాయులు గుగులోతు సునీత, ప్రవీణ్‌రెడ్డి, మమత స్వర్ణ, రాజారాణి, రోహిణి, దేవేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన దీక్ష

పరకాల, ఆగస్టు 24, ప్రభాతవార్త

భారతీయ జనత పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిరసన దీక్ష చేట్టారు. ఈ దీక్ష శిబిరంలో బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జి డా. పెసరు విజచందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుఆర్ ప్రజాస్వామ్య యుతంగా మహాసంగ్రామ యాత్ర చేపట్టిన బిజెపికి వస్తున్న ప్రజాస్వామ్య యుతంగా మహాసంగ్రామ యాత్ర చేపట్టితే బిజెపికి వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తన అధికారంతో అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి మునుగోడు సద విఫలంగా తెల్లవారి 21న జరిగిన బిజెపి



కొండ హోం మంత్రి అమిత్‌షా భారీ బహిరంగ సభ సస్సెక్ కావడంతో జీర్ణించకోలేక వారి అధ్యక్షున్ని అరెస్టు చేశారని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మహాసంగ్రామ యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఎంసీపీ కల్వకుంట్ల కవిత ఇంటి ముందు బిజెపి నాయకులు లిక్కర్ కేసులో వస్తున్న ఆరోపణలపై ఎంక్వైరీ చేయించాలని ఎంసిసి కవితపై చర్య తీసుకోవాలని నిరసన తెలుపుతున్న నాయకులపై పోలీసులు లాఠీ చార్జి చేయడం, అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ బండి సంజయ్‌కుమార్ ధర్నా రక్షఖు పునుకోగా అరెస్టు చేస్తారన్నారు. బిజెపి నాయకులపై పోలీసులు చేయి చేసుకోవడాన్ని పరకాల పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షుడు సంగ పురుషోత్తం, కిసాన్ మోర్చ అధ్యక్షులు ఆకుల రాంబాబు, కోశాధికారి మంతెన సంతోష్, బిజెవైఎం నాయకులు ఎరుకల దివాకర్ పిట్ట కిషోర్, బీరం రాజిరెడ్డి ముత్యాల దేవేందర్ సారంగపాణి, సర్పంచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న బోరులు

### త్రాగునీటి కోసం స్థానికుల అవస్థలు

పర్వతగిరి, ఆగసు 24, ప్రభాతవార్త



మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామపంచాయతీ పరిధిలో గల పలు బోరులు నిరుపయోగంగా మారాయి. మూడుతండాలో ఉన్న బోరును కనీసం అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని తండావాసులు చెబుతున్నారు. మిషన్‌భగీరథ త్రాగు నీరు కేవలం ఒక గంట మాత్రమే వస్తుందని ఆ తర్వాత తమకు చేతిపంపు, బోరు బావులే దిక్కని తెలిపారు. అలాగే ఇస్లావత్‌తండా గ్రామ పాఠశాల వద్ద ఉన్న బోరు బావిని ఎండాకాలం నుంచి బంద్ చేశారు. తాగునీటి కోసమైనా వినియోగంలోకి తేవాలనిస్థానికులు కోరారు. అది పాఠశాల సంబంధించిన బోరు అని దాటవేశారు. బడులు మొదలై దాదాపు మూడు నెలలు గడుస్తున్నా బోరు బావికి ఏర్పాట్లు చేసిన స్టాటర్, వైర్లు కనిపించడం లేదు. దీంతో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన బోరుబావులు నిరుపయోగంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మూడుతండాలో ఉన్న బోరు, పాఠశాల వద్ద ఉన్న బోరుబావిని రిపేర్లు చేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు, తండా వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## టిఎజెఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా నాగరాజు

పర్వతగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త



తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనాన్ని వేధా కన్వెన్షన్ హాల్ హన్మకొండలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూటకంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిజెఎస్ చైర్మన్ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహరావు తనయుడు పీవీ ప్రభాకర్‌రావు టిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనగుల జితేందర్‌రావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల టిజెఎఫ్ సభ్యత్వం కలిగిన జర్నలిస్టులు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొల్లూరి నాగరాజులతో పాటు ఇతర జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొల్లూరి నాగరాజును టిఏజెఎఫ్ రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా ప్రకటించారు. అలాగే పర్వతగిరి మండల అక్షిత న్యూస్ వేలకరి పోగుల విద్యాసాగర్‌ను టీఎజెఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు డా. తనగుల జితేందర్‌రావు, ఉపాధ్యక్షుడు నూటెంకి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్ ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు ఆర్‌విప్రసాద్‌లకు, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దళితులపై దాడులను అరికట్టాలి

పర్వతగిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త



రాజస్థాన్ రాష్ట్రంలో దళిత మహిళ టీచర్‌ను సజీవ దహనం చేసిన దుండగులను, దళిత విద్యార్థి ఇ ంద్రకుమార్ మేఘాలపై అగ్రవర్ణ ఉపాద్యాయురాలు జరిపిన దాడిని ఖండిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నారాయణపురం గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పొడేటి దయాకర్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ కుల వివక్షతకు గురి అవుతూ అగ్రవర్ణాల చేతిలో హత్య భావించబడుతునన్న దళిత జాతీకి పాలకవర్గాల క్షమించరాని అన్యాయ ం మోసం మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రధానమంత్రి అజాద్ అమృత్‌మహోత్సవంలో భాగంగా 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాలు జరుపుతునా దాడులు నిర్వహించేందుకు చట్టాలన కఠినతరం చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేతగాని తనానికి నిదర్శనం అని దళిత విద్యార్థులపై దళిత జాతిపై జరిగే దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి మాదాసి యాకుబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, కేవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు జెరుపోతుల భాస్కర్, కందికట్ల బాబు, కందికట్ల భాస్కర్, సింగారపు రమేష్, సోమయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తాం

### -జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్

రాయపర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త



రాభోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ధీమా వ్యక్తం చేశారు. బుదవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో వీరగంధం వీరభద్రరావు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సమక్షంలో అధికార టిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ దొమ మ్రటి దేవేందర్‌గౌడ్, గంకిడి శిప్రసాద్‌తో పాటు 20మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో గద్దెనెక్కొన సీఎం కేసిఆర్ నేడు వాటిని మర్చిపోయి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడేశారని అన్నారు. శాంతియుతంగా ధర్మదీక్షా చేపట్టిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం సబబు కాదని అన్నారు. భారతీయ జనతా పార్టీని ఓర్వలేక ముఖ్యమంత్రి కేసిఆర్ అక్రమ కేసులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీని గద్దెదించే వరకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. నిరంకుశ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, వెంగల్‌రావు, బిజెపి శిక్షణ తరగతుల కన్వీనర్ దామోదర్‌రావు, వెంగల్‌రావు, బిజెపి శిక్షణ తరగతుల కన్వీనర్ దామోదర్‌రెడ్డి, బిక్షంనాయక్, మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, నూనె అనిల్, శ్రావణ్, రాపాక ప్రశాంత్, గారె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్ర బ్యాంక్‌కి పెద్దమ్మగుడికి ఎలాంటి సంబంధం లేదు



శాయంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త: మండలకేంద్రంలోని పెద్దమ్మగుడి ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దేవత అయినటువంటి పెద్దమ్మ గుడి లెక్కలకు, ముద్ర బ్యాంకు పేరిట జరిగిన అవినీతికి ఎలాంటి సంబంధం లేదని ముదిరాజ్ మాజీ కులపెద్ద మనుషులైన ఐరబోయిన శంకర్, మోరెరాజు, కూరాకుల కుమారస్వామి తెల్చిచెప్పారు. వీరు గత కొన్ని సంవత్సరాలు ముదిరాజ్ కులపెద్ద మనుషులుగా పనిచేసిన క్రమంలో తమపై ముదిరాజ్ కులస్తుడైన ఉప్పు నర్సయ్య అనే వ్యక్తి కులంలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆరోపించారు. కులంలో మేము పెద్దమనుషులుగా పనిచేసినప్పుడు గెల్లకు 5.5లక్షల చొప్పున 15.5లక్షల కుల సభ్యులు 80వేల చందా డబ్బులతో కలిపి మా ఆధ్వర్యంలోనే పెద్దమ్మ గుడి పనులు జరిపించామని తెలిపారు. అయినప్పటికీ మొత్తం ఖర్చుల లెక్కలు ఏడాది క్రితమే మా కుల సభ్యులకు చెప్పామన్నారు. అప్పులుకూడా కట్టడం జరిగిందని, కొత్తపెద్దమనుషులు వచ్చారన్నారు. ఏడాది తరువాత ఉప్పు నర్సయ్య, మరికొందరు మా పెద్దమనుషులకు చదువులు రాక తప్పుడు లెక్కలు చెప్పామని తమపై ఆరోపణలు చేస్తున్నారని, ముద్ర బ్యాంకు పేరుతో నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన అక్రమ సొమ్ములను పెద్దమ్మ గుడి లెక్కలకు లింకు చేసి చెబుతున్నారని, ఉప్పు నర్సయ్య తనపై వచ్చిన అవినీతిని ముదిరాజ్ కులానికి కలిపి మాట్లాడటం, తప్పుడు ఆరోపణలు చేయడం, మాకు చదువు రాదు అని అనడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా శాయంపేట ప్రజలు నిజాలు తెలుసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు.

## నాపై వస్తున్న వార్తలు అవాస్తవం..!

### ముద్రబ్యాంక్ విషయం కోర్టులో ఉండగా నాపై కేసు ఎలా పెడతారు - నిరుద్యోగుల నుండి ఒక్కరూపాయి కూడా నేను తీసుకోలే - ఉప్పు నర్సయ్య

శాయంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త: తనపై వస్తున్న వార్తలు అవాస్తవమని శాయంపేట మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం ఉప్పు నర్సయ్య విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఉప్పునర్సయ్య మాట్లాడుతూ 2017న ముద్ర కోఆపరేటీవ్ బ్యాంక్‌లో ఉద్యోగంలో చేరానని, ఎపీ తెలంగాణ రాష్ట్రాలకు డైరెక్టర్‌గా తానే బాధ్యతలు నిర్వహించానని, ముద్ర అగ్రికల్చర్ సొసైటీ చైర్మన్‌గా రామదాసప్పనాయుడు గతంలో ఉన్నారని, నిన్నటి రోజు నిరుద్యోగ యువకులు గతంలో నా దగ్గరికి ఉద్యోగాల రిత్యా వచ్చారని, నేను వారితో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలు జరుగుతున్నాయి నా వంతుగా నేను నాపై అధికారి దగ్గరికి తీసుకెళ్లతాను మీరు వారితో సంప్రదింపులు చేసుకోండి అని చెప్పానని, అయినా పరవాలేదుసార్ మేము సార్‌తో మాట్లాడుకుంటాం అని అన్నారని తెలిపారు. ఆ క్రమంలో వారు గాని ఇంకెవరైనా కానీ నా చేతికి డబ్బులు ఇవ్వలేదని ముద్ర సొసైటీ చైర్మన్ దగ్గరికి తీసుకెళ్తానని చెప్పి హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. చైర్మన్‌తో వారు మాట్లాడుకున నిరుద్యోగులైన వీరు చైర్మన్‌కు డబ్బులు ఇచ్చారని, చైర్మన్‌కూడా వీరికి అధికారికంగా ఒక అపాయింట్‌మెంట్ లెటర్ కూడా ఇచ్చారని తెలిపారు.



**గతంలో రామదాసప్ప నాయుడు లొంగుబాటు:**

ముద్ర సొసైటీ బ్యాంకుగా మారుతుందని, ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డిపాజిట్లు తీసుకున్న మొత్తం తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న సొసైటీ చైర్మన్ రామదాసప్ప నాయుడుపై నల్లకుంటపోలీస్‌స్టేషన్‌లో గతంలో కేసునమోదు కాగా పోలీసులకు లొంగిపోయారన్నారు.

**గతంలో నల్లకుంటసంస్థ కార్యాలయంలో సోదాలు:**

నాంపల్లిలోని నాల్గో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇచ్చిన సెర్చ్ వారెంట్ మేరకు నల్లకుంట పోలీసులు సంస్థ కార్యాలయంలో సోదాలు నిర్వహించి అన్నిపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ముషిరాబాద్ రెవెన్యూసిబ్బంది సమక్షంలో కార్యాలయాన్ని సీజ్ చేశారు.

**హరి నాపై అసత్య ప్రచారాన్ని మానుకో:**

భూపాలపల్లి జిల్లాలో రిపోర్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అల్లంహరి వెంకటరమణ అనే వ్యక్తి తనపై కోటిరూపాయలు మోసం చేసి ఉడాయించాడని వాట్సప్ గ్రూపులో ప్రచారం చేస్తూ ముద్ర సొసైటీ బ్యాంక్ విషయం కోర్టు పరిధిలో ఉందని, కనీసం తెలియకుండా పత్రికాస్వేచ్ఛను కాలరాస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగ యువకులకు మాయమాటలు చెప్పి తనపై అక్రమ కేసులు పెట్టించాలని చూస్తున్నాడన్నారు. మా దేవుని గుడిలో అక్రమాలు జరిగాయని ప్రశ్నిస్తే తనపై తప్పుడు ప్రచారంచేయడం సరికాదని అన్నారు.

## విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నయీమ్‌నగర్, ఆగస్టు 24, ప్రభాతవార్త: బాసర ట్రిపుల్‌ఐటీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న రాథోడ్ సురేష్ అనే విద్యార్థి ఆత్మహత్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేయూ విద్యార్థిసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. బుధవారం కాకతీయ యూనివర్శిటీలో పీడీఎస్‌యు టీజెఏసీ,బీఎస్ఎఫ్, పీడీఎస్‌యు, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి రాథోడ్ సురేష్ ఆత్మహత్యపై హైకోర్టు సిట్టింగ్‌జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్‌చేస్తూ కేయూ తరగతులు బహిష్కరించి విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కేయూ మొదటి గేటు ప్రధాన రహదారిపై గంటలసేపు మానవహారం, రాస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం, సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థులను వేధించడం వల్లనే రాథోడ్‌సురేష్ ఆతమహత్య జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆత్మహత్య చేసుకున్న సురేష్ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ట్రిపుల్ ఐటీలో గత




మూడునెలలుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నా విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. బాసర ట్రిపుల్ ఐటీతోపాటు వివిధ యూనివర్శిటీలలో హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కేయూ టీజెఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి, పీడీఎస్‌యు యూనివర్శిటీతల కో-ఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ బి.నరసింహారావు, బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి బొట్ల మనోహర్, పీడీఎస్‌యు కేయూ ప్రధాన కార్యదర్శి శ్రావణ్,బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జి ఆరగంటి నాగరాజు, బి.గోవర్ధన్, వి.కోటేశ్వర్ పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త

నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని డీసీసీ బ్యాంక్ మేనేజర్ నరేందర్ న్నారు. మండలంలోని శివాజీనగర్, వెంకటాపురం గ్రామంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నర్సంపేట బ్రాంచి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి ఒక్కర సభ్యత్వం తీసుకొనితక్కువ వడ్డీతో రుణాలను పొందాలన్నారు.అనంతరం రుణాలు డిపాజిట్లు బ్యాంకు సేవలు కళా బృందం మ్యాజిక్ షో రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్లు ఊరటి మైపాల్‌రెడ్డి, సుకినె రాజేశ్వర్‌రావు, సీఈవో రాజయ్య, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, శోభన్ బాబు, శివ, ఓంకార్, సుధాకర్, రంగయ్య, నాంపెల్లి సుధాకర్, జంగిలి రవి, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

## వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త

వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రం బుదవారం నాటికి నిరవదిక సమ్మె 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 31 రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్న పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, గై నాగరాజు, సుద్దపల్లి రాజు, పైడయ్య, సదానందం, మురళి, కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## యూనివర్శిటీ విద్యార్థులు మహనీయుల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి

### రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24, ప్రభాతవార్త: కేయూ ఫార్మసీ సెమినార్‌హాల్‌లో బహుజన సంకల్పసభ నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలో మూడవ తరగతి చదివే విద్యార్థి తరగతి గదిలోని కుండలో నీళ్లుతాగినందుకు ఉపాధ్యాయుడు కొట్టడంతో మృతిచెందిన సంఘటన చూశాం అదేవిధంగా నిన్న ట్రిపుల్ ఐటీలో సురేష్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుని మరనించడం జరిగింది. వీరికి నివాళులర్పించిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం.సారంగపాణి మాట్లాడుతూ రాజ్యాధికారం సాధించాలంటే విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులు వారి వారి గ్రామల్లో సందర్శించి చైతన్యం తీసుకరావాలని, మహనీయుల చరిత్ర చదివి వారి ఆశయ సాధనకు కృషిచేయాలని, విశ్వవిద్యాలయాల్లో విద్యతోపాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని ఓటుచైతన్యం పెంపొందించుకుని నిస్వార్థమైన రాజకీయ నాయకులను ఎంపిక చేసుకోవాలన్నారు. యువత మద్యపాన నిషేధానికి పాటుపడాలన్నారు. విశిష్ఠ అతిథిగా పాల్గొన్న యూనివర్శిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాదెసమ్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ సంకినేటి వెంకట్, డాక్టర్ మంద వీరస్వామి, గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలి

దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త

సర్దార్ సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి, మండల కేంద్రంలో బుదవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు హక్కుల సాధన కోసం నిరంతరం పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో కక్కెర్ల రాజుగౌడ్, మురళి, శ్రీనివాస్‌గౌడ్, పొగాకు మోహన్‌గౌడ్, పొగాకు రమేష్‌గౌడ్, కక్కెర్ల రాజుగౌడ్, బూర రాజుగౌడ్, గైని రాములు గౌడ్, సదానందం గౌడ్, గుండెబోయిన రాజేష్‌గౌడ్, ఏరుకొండ కొమురయ్యగౌడ్, బూర్గు అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఉమెన్స్ రైట్స్ ఆర్గనైజర్‌గా కళ్యాణి

చెన్నారావుపేట, ఆస్టు 24, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ఆర్గనైజేషన్ మండల అధ్యక్షురాలుగా అలువాల కళ్యాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ పాలకుర్తి విజయ్‌కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్రలు ఇందుకు సంబందించిన నియామకపు పత్రాలు అందించారు. మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన కళ్యాణి సమాజ సేవలో భాగస్వాములు అవుతూ డాక్టర్ బి.అంబేద్కర్ ఆలోచన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.కాగా తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.




# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య వ్యతిరేకం

**నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**

టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్‌లు అన్నారు. బుదవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ అధ్యక్షతననిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారుమాట్లాడుతూ బండి సంజయ్ పాదయాత్రతో టీఆర్ఎస్ పునాదులు కదులుతున్నాయి. ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజలలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ టీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మింగుడుపడక ఈ దాడులు జేస్తున్నారని రేసు శ్రీనివాస్ మండిపడ్డారు. జగన్ మాట్లాడుతూ నిన్న బీజేపి నాయకుల పై కేసులు పెట్టి కార్యకర్తలపై దాడులు చేసి అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పామునూరు లో ధర్మ దీక్ష చేపడితే పోలీసులు అక్రమంగా వారిని అరెస్ట్ చేసి కరీంనగర్‌కి తరలించి గృహ నిర్భంధం చేయడ ం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ దందాలో పాల్గొంటే ప్రశ్నించడం తప్పా అని, పోలీసులు అధికారి పార్టీ తొత్తులతో మారారని మండిపడ్డారు. ఇలాంటి బేదరింపులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బయపడేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, రామాంజనేయులు, శీలం సత్యనారాయణ, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి టీ. ఉమా, కూనమళ్ళ పృథ్వి, చిలువేరు రమేష్, రజనీ భారతి, బోడిగే ఈశ్వర్, గూడెపు రంజిత్, కోమాండ్ల సప్తగిరి, మహిళ మోర్చా అధ్యక్షులు నాకినబోయిన అమల, ప్రధాన కార్యదర్శి పుట్ట కవిత, సూత్రపు సరిత, చంతం విజయ రాణి, మండల ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకన్న, జిల్లా కిసాన్ మోరా ్చ కార్యదర్శి కటుకూరి దామోదర్, తండా వెంకటేశ్వర్లు, కట్ల రాంచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అదిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక బస్టాండ్ కూడలిలో మొకానికి నల్ల రిబ్బెన్‌లను ధరించి తమ నిరసనను తెలిపారు. రాష్ట్రప్రభుత్వం బెదిరింపులకు పాల్పడి ఆటంకాలు కల్పించిన యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్రతో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వనుకు మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్, జిల్లా కార్యదర్శి సంగెం శంకర్, వనపర్తి మల్లయ్య, మండల ప్రధానకార్యదర్శి ఎదురబోయిన బద్రయ్య, కోరె మల్లయ్య, గుగులోతు అమృనాయక్, లక్ష్మయ్య, మామిడాల రమేష్, దామెరుప్పుల శేఖర్, బ్రహ్మం, లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. బండి సంయ్ అక్రమ అరెస్టు, టిఆర్ఎస్ కార్యకర్తలు రౌడీలాగా ప్రవర్తింగి బిజెపి ఫ్లెక్సీలను చించేందుకు, లిక్కర్ దందాతలో కల్వకుంట్ల కవిత ఉందని ఆరోపణలు వస్తున్న సందర్భాన్ని తెలియజేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శీలవెంకన్న, వడ్డె సురేష్, శ్రీరంగం శ్రీనివాస్;కాసు మల్లికార్జున్‌రెడ్డి, గోపగాని శ్రీకాంత్, లైశెట్టి వినయ్, రాపాక సందీప్, కక్కెర్ల నాగయ్య, దేవనబోయిన విజేందర్ తదితరులు పాల్గొన్నారు

**నల్లబెల్లిలో....**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని బుదవారం బస్టాండ్ కూడలిలో ఆపార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిరసన దీక్షా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్దంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామయాత్ర కొనసాగిస్తున్న క్రమంలో జనాగామ జిల్లాలో కావాలనే పోలీసులు అరెస్టు చేయడం బాదాకరమన్నారు. అదేవిధంగా బిజెపి మహిళా కార్యకర్తలపై టిఆర్ఎస్ కార్యకర్తలు గుండాలుగా వ్యవహరిస్తూ మహిళలు అని చూడకుండా అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడుతూ దాడులు చేయడం ప్రజాసా ్వమ్యాన్ని కూని చేయడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులకు బిజెపి బయపడదని రాభోయే రోజుల్లో ఇలాంటి రౌడీ రాజకీయాలకు సస్తి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడడం ఖాయమని ఆయన గుర్తు చేశారు. ఈ దీక్షా శిబిరంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి మేడిపెల్లి లక్ష్మణ్‌గౌడ్, చిన్నాల శ్రీనివాస్, నూటంకి మొగిళి, రాజ్‌కుమార్, మామిండ్ల గణేష్, గాదెం నాగరాజు, సింగిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## దివ్యాంగ కిషోర బాలికలకు న్యూట్రిషన్ కిట్స్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

నియోజక వర్గ ఐసిడిఎస్ పరిధిలో గల దివ్యాంగ కిషోర బాలికలకు న్యూట్రిషన్ కిట్స్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. నర్సంపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా 11 నుండి 14 సంవత్సరాల లోపు దివ్యాంగులైన బాలికలకు న్యూట్రిషన్ కిట్స్‌ను అందించడం జరిగింది. ఈ న్యూట్రిషన్ కిట్స్‌లో 10 కేజీల గోధుమలు, 200 గ్రాముల నెయ్యి ప్యాకెట్, 1 కేజీ ఖర్జూర పండ్లు, 750 గ్రాముల ప్రోటిన్ బిస్కేట్స్, 4 ఐరన్ విత్ జింక్ సిరప్ బాటిల్స్, 90 మల్టీ విటమిన్ టాబ్లేట్స్ ఈ యొక్క న్యూట్రిషన్ కిట్స్‌లో ఉన్నాయి. నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు కలిపి బుధవారం మొదటి విడతగా 20 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. రెండో విడతలో మరింత ఎక్కువ మందికి, ఈ విధంగా విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ యొక్క ప్రాజెక్ట్ ద్వారా న్యూట్రిషన్ కిట్స్‌ను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాధిక, నల్లబెల్లి మండల ఎంపీపీ ఊడుగుల సునీత, సూపర్వైజర్లు ఈ. ఝాన్సీ, కె. మంజుల, కె. రాధ, వి. శ్యామలాదేవి, ఝాన్సీ రాణీ, మరియు అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అద్యక్షురాలు నల్ల భారతి అంగన్వాడీ టీచర్లు దేవమ్మ, స్వరూప, సరిత, విజయ, సనీత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే పోరాటాలు తప్పవు

**నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే పోరాటాలు తప్పవని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు శివరాత్రి ప్రశాంత్ అధ్యక్షతన జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాడి 8 స ంవత్సరాలు గడిచినప్పటకీ విద్యా వ్యవస్థ పట్ల ఈ పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. 3380కోట్లు పెండింగ్లో ఉన్న ఫీజురియంబర్స్ మెంట్, స్కాలర్షిప్‌లు గత మూడు సంవత్సరాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇండర్మిడియాట్ అయిపోయిన విద్యార్థులు స్కాలర్షిప్ల ఫీజురియంబర్స్ మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. మరో పక్క చిన్న చిన్న ఉపాధి కోసం నడుపుతున్న కాలేజీలు సైతం పెట్టుబడులు పెట్టలేక కళాశాల మూసుకునే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుక వచ్చింది అన్నారు. మాటలు తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏమి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజుకుమార్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో బుదవారం సోలార్ లైట్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ నిరుపేదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నాడన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తున్నాడన్నారు. గ్రామాల్లో ప్రజల చీకటితో ఉండకుండా సోలార్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వృద్దులకు, వితంతువులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్లు ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు, ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, మోర్తాల రాజు, మామునూరి సుమన్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రజినీకర్‌రెడ్డి, సింగతి రాజన్న, కార్తిక్, సర్పంచ్‌లు ఏడెల్లి రజిత, ఉమేష్‌రెడ్డి, బానోతు రవీందర్‌నాయక్, శంకేషి శోభా కమలాకర్, నాయకులు తుమ్మలపల్లి మహేందర్, గంజి నగేష్, నూతన కమిటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**నల్లబెల్లి, ఆగస్టు 24,ప్రభాతవార్త**

అనారోగ్య సమస్యతో బాదపడుతూ చికిత్స చేయించుకున్న బాదితులకు సీఎం సహాయనిధి నేరుగా బాదితుల ఇంటికే ప్రభుత్వం అందజేస్తుందని గుండ్లపహాడ్ గ్రామ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరిపాక సుధాకర్ పేర్కొన్నారు. గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన జంగిలి జగత్‌పాల్‌రావుకు ఇటీవల అనారోగ్యంతో ఉండి చికిత్స చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరి అయిన రూ.60వేల చెక్కును నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం నేరుగా ఈ బాదితునికి బుదవారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బాదితులకు అండగా నిలిచి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థికసహాయం అందజేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. వీరి వెంట ఎంపిటిసి లక్ష్మీ సామ్య, టిఆర్ఎస్‌నాయకులు చింత కొమురెల్లి, రమేష్, శ్రీధర్, చల్లా యాదగిరి, కూస లింగారెడ్డి, ఆదిరెడ్డి, కొప్పుల శ్రీనివాస్, గోనెల సాంబయ్య ఉన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడికి పరామర్శ

**నెక్కొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నెక్కొండ పట్టణ ఆర్యవైశ సంఘం అధ్యక్షులు దొడ్డ విజయ్ తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దొడ్డ శ్రీహరి అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, తాటిపెల్లి శివకుమార్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య సమాచారాం తెలుసుకొని పరామర్శించారు.



# మల్లంపల్లి ప్రజాప్రతినిధులు మండలం కోసం రాజీనామాలు చేయాలి

**--- కల్లుగీత కార్మిక సంఘం**

**జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్**

*ములుగు టౌన్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

29వ రోజు మల్లంపల్లి మండల సాధన సమితి రిలే నిరహార దీక్షలో భాగంగా స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులు మోకు ముస్తాదులతో భారీ ర్యాలీ తీసి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల రామచంద్రయ్య గౌడ్ ఆధ్యక్షతన జరిగిన దీక్షలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ తో పాటు గౌడ సంఘం ఐక్య వేదిక జిల్లా నాయకులు ముంజాల భిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం స్వయంగా ముఖ్యమంత్రి మల్లంపల్లి మండలం ఇస్తామని హామి ఇచ్చి ఇంత వరకు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. స్థానిక జాక్ ఆధ్వర్యంలో 29 రోజులుగా అన్ని పార్టీలు, ప్రజా, కుల, వర్తక సంఘాలు ఒక్కటై ఉద్యమాలు చేస్తుంటే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రభుత్వంపై ఒత్తిడి తేకుండా, జాక్‌తో కలిసి రాకుండా మరో టెంట్ వేయడం దేనికి సంకేతమన్నారు. ఇప్పటికైనా జాక్‌తో కలిసి రావాలని, సాధన సమితి ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్రలు చేస్తే సహించేది లేదన్నారు. మీరు అనుభవిస్తున్న పదవులు ప్రజలు ఇచ్చినవేనన్న సత్యాన్ని మరువకూడదని, పదవులకు రాజీనామా చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వర్లు, తోటకూరి శ్రీకాంత్‌గౌడ్, జనగాం మల్లయ్య గౌడ్, ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై యుద్ధం చేస్తున్న రాహుల్ గాంధీ

**సెప్టెంబర్ 4న ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయాలి**

**కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి సీతక్క**

*ములుగు, ఆగష్టు 25, ప్రభాతవార్త :*

ప్రజా సమస్యలపై రాహుల్ గాంధీ యుద్ధం చేస్తున్నారని, ఆ యుద్ధంలో మనమంతా భాగస్వాములు కావాలని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సెప్టెంబర్ 4వ తేదీన యువ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ ఢిల్లీలో జరుగు ధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశంలో నిరంకుశ పాలనను తరిమి కొట్టేందుకు రాహుల్ గాంధీ తో పాటు ప్రతి ఒక్క కాంగ్రేస్ కార్యకర్త పోరాటంలో భాగం కావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ. ఆయూబ్ ఖాన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మీ, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన  రెడ్డి, ఇరుసవడ్ల వెంకన్న, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఏటూరునాగారం మండల అధ్యక్షులు చిటమట రఘు, గోవిందరావుపేట వర్కింగ్ ప్రసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, మామిడిశెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

**బెల్లం, పటిక అమ్మకం చేస్తే పీడీ యాక్టు**

**ఎక్సైజ్ సూపరిండెంట్ వేముల శ్రీనివాస్**

*ములుగు, ఆగష్టు 25, ప్రభాతవార్త :*

గుడుంబా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ వేముల శ్రీనివాస్ అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్, వరంగల్ డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ ఆదేశాల మేరకు బుధవారం ములుగు ఎక్సైజ్ స్టేషన్‌లో అధికారులు, సిబ్బందితో గుడుంబా నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గుడుంబా తయారీదారులను, విక్రయదారులను గుర్తించి, వారిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేయాలని, గ్రామాలలో గుడుంబా తయారీదారులకు, విక్రయదారులకు అవగాహన కల్పించి గుడుంబా తయారీ, అమ్మకాలను నిరోధించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గుడంబా తయారికి మూలమైన బెల్లం, పటిక అమ్మకాలను అడ్డుకోవాలని, వ్యాపారులకు సైతం అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. నాటు సారాయిని, బెల్లం, పటికలను వాహనాలపై తరలించే అవకాశం ఉన్నందున, వాహన తనిఖీలు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ తెలిపారు. పెండింగ్ కేసులను త్వరితగతిన చార్జిషీట్ దాఖలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ములుగు ఎక్సైజ్ సిఐ ఎం. సుధీర్ కుమార్, ఎస్సై ఆర్. రాజన్న ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు



# ఆశ్రమ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి

**ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**

**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వ్యాప్తంగా ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బుధవారం ఏటిడిఓ పోచంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, మెను ప్రకారం భోజనం పెట్టాలని, ఆయన కోరారు. గోవిందరావుపేట  మండల కేంద్రంలో ఎస్టీఎస్ఎంహెచ్ బాయ్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, గోవిందరావుపేటలో ఎస్టీ బాలుర ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆయన వినతి పత్రం లో అధికారులను కోరారు. వినతి పత్రం అందించిన సందర్భంలో జిల్లా కోశాధికారి మాతంగి మోహన్, రాజ్ కుమార్, దేవరాజ్, నరేష్, మహేష్, రాకేష్ తదితరులు ఉన్నారు.



# ములుగు వార్త

# రసాబాసగా సర్వసభ్య సమావేశం

*వెంకటాపురం(నూగూరు), ఆగష్టు24, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్దానిక మండల పరిషత్ కార్యలయంలో భుధవారంనాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు పలు అంశాలపై సభలో చర్చించారు ముఖ్యంగా అటవీశాఖ అంశంలోకి వచ్చే సరికి రామచంద్రపురంలో పూర్వం నుండి అదివాసీలు సాగుచేసుకుంటున్న భూముల విషయంలో ఇప్పుడు ఎందుకు లాక్కునే ప్రయాత్నం చేస్తున్నారు అని రేంజి అధికారి చంద్రమౌళిని సభ్యులు ప్రశ్నించగా తమకు 2017లో అభూమిని అప్పగించడం జరిగింది అని సమాదానం ఇవ్వగా పెసా చట్టాన్ని ఉల్లంఘించి మికు ఏలా భూములు ఇస్తారు అని అభూముల జోలికి పోవద్దు అని సభ్యులు కోరారు, బర్లగూడెం సర్పంచ్ కోర్సా నర్సింహమూర్తి మండలకేంద్రంలోని బీసిమర్రిగూడెంలో అక్రమ నిర్మాణాలకు ఇంటి పన్నులు ఏలా జారీ చేస్తున్నారు అని పోడియం ముందు కింద కుర్చోని తన నిరసన తెలియజేశారు దీనిపై స్పందించిన అధికారులు అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటాం అన్నారు చట్టాన్ని పూర్తిస్యాఇలో అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు అనంతరం పాలెం వాగు ప్రాజేక్ట్ అంశం చర్చించగా అధికారులు స్దానికంగా ఉండడంలేదని సభ్యులు వాదించారు ప్రాజేక్ట్ నిర్మాణం, నిర్వహణలో పూర్తిగా ప్రభుత్వం విఫలం అయంది అని ఎంపీపీ చెరుకూరి సతీష్ అనడంతో టీఆర్ఎస్ సభ్యులు, జెడ్‌పిటీసి పాయం రమణ ప్రభుత్వంపై అనుచితవాఖ్యలు చేస్తే తగదు అని ఏదైన ఉంటే అధికారులతో పి చేయించుకోవాలని అనడంతో వాగ్వీదం చోటు చేసుకుంది అనంతరం ఇతర శాఖలపై సమీక్ష నిర్వహించారు కోన్ని కీలక అంశాలపై తీర్మాణాలు చేశారు మొత్తనికి ఎ్వటిలాగానే ప్రజాసమస్యలు చర్చకు రాకుండా పక్కదారి పట్టడంతోపాటు రసాబాసగా సర్వసభ్య సమావేశం ముగిసింది ఈకార్యక్రమంలో ఎంపిడివో అడ్డూరి బాబు, తాహాశీల్దార్ అంటి నాగరాజు, మెడికల్ అధికారులు అల్లి నరేష్, సాయికృష్ణ, రాజమౌళి, వివిధశాఖ అధికారులు పాల్గోన్నారు.



# బాలల హక్కులపై అవగహన సదస్సు

*వెంకటాపురం(నూగూరు), ఆగష్టు24, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణ కమీటి అవగహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బలలు వారి యొక్క హక్కులపై అవగహన కలిగి ఉండాలని అదే విధంగా విద్యర్దులకు ఇంటి వద్ద ఏమైన సమస్యలు ఉంటే తెలపాలని 18 సంవత్సరాలు నిండని అమ్మాయి, 21 సంవత్సారాలు నిండని వారికి వివాహలు చేసుకున్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని బాల్యవివాహల వలన కలిగే నష్టాలను వారికి వివరించారు పాఠశాలకు రాకుడా బడిఈడు పిల్లలు ఏవరైన ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు చట్టంలోని ఇతర అంశాలపై పూర్తిస్దాయిలో విద్యార్దులకు అవగహన కల్పించారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యరాలు సుజాత, జిల్లా చైల డ్లైన్ కోఅర్డినేటర్‌లు భూపాల్, విక్రమ్, కౌన్సిలర్లు మంగ, రజని, గ్రూప్ సభ్యుడు సుదర్శన్, విజయ తదితరులు పాల్గోన్నారు.



# పేదరికం..ప్రాణసంకటం...

**ఆర్థిక లేమితో పెరుగుతున్న మరణాలు... పెరిగిన ఆర్థిక వేధింపులు..ఆపై ఆత్మహత్యలు... బలవన్మరణాలు అత్యధికంగా చోటు చేసుకుంటున్న వైనం**




ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

సాధారణ, మధ్యతరగతి కుటుంబాల్లో ఇటీవల బలవన్మరణాల సంఖ్య గణనీయంగా పెరిగాయనే చెప్పుకోవచ్చు. ఒకప్పుడు కుటుంబ కలహాలు, ఇతరత్ర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడే వారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటువైపుగా పురిగొల్పుతుందని చెప్పక తప్పదు. దీనికి తోడు కరోనా కష్టకాలం నుంచి ఆయా వర్గాల కుటుంబాల్లో ఉపాధి లేకపోవడం, ఆర్థిక లేమి వంటివి ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తున్నాయని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. ఇలా బలవన్మరణాలు అత్యధికంగా ఇలాంటి సంఘటనలతోనే చోటు చేసుకోవడం గమనార్హం.

పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల వారికి రోజు గడవటమే నేడు కష్టంగా మారుతుంది. దీంతో కొందరు అప్పులు చేసి జీవనం సాగిస్తుంటే, మరికొందరు అప్పులు పుట్టక, చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక, పేదరికంతో సమాజంలో బతకలేక బలవన్మరణానికి పాల్పడుతున్నారు. గత పదేండ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి సైతం కష్టతరంగా మారింది. ఒకప్పుడు కుటుంబ కలహాలు, ఇతరత్రా సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడిన వారు నేడు ఆర్థిక సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడిన వారు ఆర్థిక సమస్యలతో సతమతమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిల్లాలో కొంతకాలంగా ఎక్కువగా మరణాలు సంభవించాయంటే అతిశయోక్తి కాదు. ఇలా మృతి చెందిన వారిలో అత్యధికులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే కావడం దురదృష్టకరం.

**–ప్రాణాల పైకి తెస్తున్న ఆర్థిక లావాదేవీలు..**

కరోనా విపత్కర పరిస్థితుల నుంచి నేటికీ పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల నుంచి కోలుకోలేని పరిస్థితి నెలకొంది. గతంలో చేసిన అప్పులను, ఇతరత్రా ఆర్థిక కార్యకలాపాలను తీర్చాలంటూ కొందరూ పేద, మధ్యతరగతి వర్గాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఒక పక్క కుటుంబానికి నెట్టుకురావడమే గగనంగా మారుతున్న నేటి తరుణంలో ఆర్థిక ఒత్తిళ్లు ప్రాణాల పైకి తెస్తున్నాయి. అప్పుల వారి ఒతిత్తళ్లు తాళలేక కొందరూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జిల్లాలో ఎక్కడో చోటా వెలుగు చూస్తునే ఉన్నాయి. అప్పులు తీర్చని పక్షంలో నోటీసులు ఇస్తామని బెదిరింపులకు సైతం పాల్పడుతున్న వారు లేకపోలేదు. అనుకోని విపత్తు ప్రజల్ని పీడించుకుని తినడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో బలవన్మరణాలకు పాల్పడడం ఆలోచించదగ్గ విషయం. బకాయిదారులపై ఒత్తిళ్లు తేవొద్దంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంతమంది మాత్రం జలగలాల్ల పీడిస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్థిక వేధింపులకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ఈరోడ్డు మీదుగా వెళ్ళేదెలా?

**ఉన్నది 200మీటర్లు, ప్రయాణం 5నిమిషాలు**
**వాహన దారులకు పట్టపగలే చుక్కలు**
**ఏవిధంగా వెళ్ళాలో తెలియని పరిస్థితి**
**అధికారులంతా ఈరోడ్డు మీదుగానే తిరుగుతారు**
**ప్రమాధాలు జరుగుతున్నా అధికారులకు పట్టింపేది?**

మంగపేట ఆగస్టు24, ప్రభాతవార్త

ఇది ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉంటుంది, ఉన్నది 2వందల మీటర్లే దాని మీదుగా వెళ్ళాలంటే సుమారు 5నిషాలకు పైగా సమయం పడుతుంది వాహనదారులకు అంటే ఆరోడ్డు ఏవిధంగా ధ్వంసం అయ్యిందో అర్థమవుతుంది. గత నెలలో ఇదే రోడ్డు మీదుగా సీఎం కేసీఆర్ భద్రాచలం వెళ్ళారు. నిత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇదే రోడ్డు మీదుగా వాహనాల మీద వెళ్ళుతుంటారు అయినా వారికి ఈరోడ్డుపై గుంతలు, పైకి తేలిన ఇనుప సువ్వలు, సిమెంటు రాళ్ళు ఇవి వారికి కన్పించక పోవడం శోచనీయం, గుంతల్లో పడి అనేక మంది వాహన దారులు గాయాలపాలైన, వాహనాలు డ్యామెజి అయిన సందర్భాలు ఉన్నాయి. గత 2నెలలుగా ఈరోడ్డు ఈవిధంగానే ఉంది ఇప్పటికి ఈరోడ్డు మీదుగా మంత్రులు, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఐటిడిఏ పీఓ, ఎఎస్పీ, సబ్ కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మెన్‌లు అనేక మంది అధికారులు ఈరోడ్డు మీద నుండి వెళ్ళిన వారిలో ఉన్నారు. ఒక్కరు కూడా వెంటనే ఈరోడ్డుకు మరమ్మత్తులు చేయండని చెప్పక పోవడం ప్రధాన రహదారులపై అధికారులల్లో, నాయకుల్లో ఎంత శ్రద్ధ ఉందో కన్పిస్తుంది.

మంగపేట మండలం నుండి ఏటూర్‌నాగారం వైపు వెళ్ళాలంటే మార్గం మధ్యలో జీడివాగు ఉంది, దీనికి కూతవేటు దూరంలో ఐటిడిఏ కార్యాలయం ఉంది. ప్రధాన రహదారిపైన ఉన్న జీడివాగు ఇది లోలెవల్ బ్రిడ్జి ప్రతీ వర్షాకాలం ఈవాగు పైన ఉన్న రోడ్డు ధ్వసమవుతూనే ఉంది అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించడం లేదు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఒకటి రెండు సార్లు బారీ వర్షాలకు వాగు పొంగి బ్రిడ్జి మీదుగా నీళ్ళు వెళ్ళుతాయి ఆసమయంలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోతాయి. ఈసారి కురిన బారీ వర్షాలకు వరదలు ఎక్కువగా రావడం, ఆబ్రిడ్జి మీద నుండి నీళ్ళు వెళ్ళడంతో బ్రిడ్జిపైన ఉన్న సిమెంట్ బిల్లలు ఎక్కడి కక్కడ పగిలి పోవడంతో రోడ్డు ధ్వంసమైంది, కొట్టుకు పోవడంతో కొట్టుకు పోయిన దగ్గర ఇసుప సువ్వలు పైకి లేచాయి రోడ్డుకు రెండు ప్రక్కల, మధ్యలో గుంటలు పడటంతో వాహన దారులు ప్రమాదాలకు గుర్రై గాయాల పాలవుతున్నారు. ఇంత దారునంగా ఉన్న రోడ్డుకు మరమ్మత్తులు చేయక పోవడం దారుణమంటున్నారు ప్రయాణికులు, గత నెలలో సీఎం కేసీఆర్ ఈజీడివాగు బ్రిడ్జి మీదుగానే భద్రాచలం బస్సులో వెళ్ళారు. అప్పుడు అధికారులు ఆగుంటల్లో మట్టి పోశారు తర్వాత వర్షాలకు మట్టి కొట్టుకు పోవడంతో మళ్ళీ అదే పరిస్థితి. ఇదే రోడ్డు మీదుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యావతి రాథోడ్, ఎమ్మెల్యేలు సీతక్క, జెడ్పీ చైర్మెన్, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, అనేక పార్టీలకు చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు ఈరోడ్డు మీదుగా వెళ్ళుతున్నారు. ఎవరికీ ఈరోడ్డు సమస్య పట్ట లేదంటే వారికి ప్రజా సమస్యలపై ఏవిధంగా శ్రద్ధ ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి మంగపేట ఏటూర్‌నాగారం మార్గం మధ్యలో ఉన్న జీడివాగుపై ఉన్న గుంటలను వెంటనే మరమ్మత్తులు చేయాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.



# 108 వాహనంలో ప్రసవం

చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

గర్భిణి 108 వాహనంలో ప్రసవమైనట్లు అంబులెన్స్ సిబ్బంది ఈ ఎన్‌టి అనిల్ కుమార్ పైలెట్ రాజారాం తెలిపారు. నెక్కొండ మండలం అప్పల్‌రావుపేటకు చెందిన చింతకింది రమ పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి బుధవారం మధ్యాహ్నం తరళిస్తున్నామన్నారు. ఇదే క్రమంలో అమీనాబాద్ గ్రావ సమీపంలోకి రాగానే నొప్పులు అధికమై వాహనంలోనే మగ శిశువుక జన్మనిచ్చి ందన్నారు. ప్రసవం అనంతరం తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరళించడం జరిగిందన్నారు. కాగా అంబులెన్స్‌లో ప్రసవం కావడం పట్ల గర్భనీ బంధువులు సంతోష వ్యక్తం చేసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎట్టకేలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ

**వార్త కథనంతో కదిలిన విద్యుత్ సిబ్బంది**

**24 గంటల్లోపై రైతుల సమస్యకు పరిష్కారం**



నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



అన్నదాతలకు విద్యుత్ కష్టాలు

అన్నదాతలకు విద్యుత్ కష్టాలు, 15 రోజులైన పట్టించుకోని విద్యుత్ అధికారులు అనే వార్త కథనం బుధవారం వార్త పత్రికలో ప్రచురితం కాగా దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఎట్టకేలకు సిబ్బందితో బుధవారం సాయంత్రం కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను భిగించి అన్నదాతల సమస్యను పరిష్కారం చేశారు. ఈ సమస్య పరిష్కారంతో ప్రభాతవార్తను నల్లబెల్లి స్థానిక రైతులు అభినందించారు. ఈ కథనంతో విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ఆ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను భిగించి విద్యుత్ సరఫరా చేశారు.దీంతో అన్నదాతలు, బిందులు బకిట్‌లతో తమ పంటలను కాపాడుకునేందుకు సుదూరం నుంచి తెచ్చే నీటికి స్వస్తి చెప్పి విద్యుత్ మోటర్ ద్వారా వారి పంట చేల్లకు నీరందించారు. మొత్తానికి 24 గంటల్లో సమస్య పరిష్కారం కావడంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ భిగించిన సిబ్బందిలో హుస్సేన్,రంగయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ అవినీతిని ప్రజలకు వివరించేందుకే ప్రజాసంగ్రామయాత్ర

**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జి.వివేక్**

జనగామ, ఆగస్టు24, ప్రభాతవార్త:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌కుమార్ అరెస్టుకు నిరసనగా జనగామ చౌరస్తాలో బుధవారం నిరసన దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులు పవన్‌శర్మ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జి.వివేక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వివేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకపోయిందని, 5లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం ఉందని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కమిషన్లకే పరిమితమయ్యాయని, బండిసంజయ్ కుమార్ నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని బయటకు తీస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలకు వివరించడానికి ప్రజాసమస్య పోరాటం చేయాలనే ఉద్దేశంతో బండిసంజయ్ పాదయాత్ర ప్రారంభిస్తే దానిని ప్రజాస్వామికంగా నిలిపివేసి అరెస్టు చేయడం హేయమైన చరయ అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల ్యం చెల్లించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్‌ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, జిల్లా కార్యదర్శి మార్గ ఉపేందర్, గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు దేవరాయ ఎల్లయ్య, రూరల్ మండల అధ్యక్షులు బండారి తిరుపతి, ప్రధాన కార్యదర్శులు సంపత్, మధు, యువమోర్చ జిల్లా అధ్యక్షులు మహిపాల్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, కోట నవీన్, తోకల హరీష్, శివ, రవి పాల్గొన్నారు.



# దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలు సస్యశ్యామలం

**-సహకార బ్యాంక్ అభివృద్ధి కోసం ఎకరాలు కేటాయింపు**

**-కూల్ వాటర్ ప్రారంభంలో ఎమ్మెల్యే సతీష్**

*ఎల్కతుర్తి, ఆగష్టు 24, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఎల్కతుర్తి విశాల కో ఆపరేటివ్ సొసైటీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన కూల్ డ్రికింగ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ కరీంనగర్ జిల్లా కేడీసీసీబీ చైర్మన్ కోడూరీ రవీందర్‌రావు, హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్ సహకారంతో ఎల్కతుర్తి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కృషి చేయాలన్నారు. పాలకవర్గం పనితీరుకు అభినందనలు తెలుపుతూ సంఘాలు లావాదేవీలలో సంఘంలో ఉన్న సభ్యులు తప్పని సరిగా అప్పులు తీసుకుని సక్రమంగా సకాలంలోచెల్లించాలన్నారు. కేడీసీసీ బ్యాంక్ దేశంలో ఎంతో ప్రత్యేకతను సంపాదించుకుందని సహకార బ్యాంకులకు సభ్యులేపట్టుకొమ్మలని తెలియజేశారు. ఎల్కతుర్తి మండల పరిధిలోని వ్యవసాయ భూములకు సాగునీరు 2014 నుంచి 17 మొదలుకొని గ్రామాలకు దేవాదుల ప్రాజెక్టు నీరు అందించడం వల్ల గ్రామాల్లో పంట సాగు పెరిగి అధిక దిగుబడి రైతులు సాధించారని, మిషన్ కాకతీయతో అన్ని చెరువులు నిండుకుండను సంతరించుకున్నాయని నీటి సౌకర్యంతో తెలంగాణ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. 24 గంటల కరెంట్‌తో రైతులను రాజును చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. పండిన పంటను మద్దతు ధరతో కొనుగోలుచేసి వారి ఖాతాలో సకాలంలో డబ్బులు వేసే విదంగా కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎల్కతుర్తి విశాల పరపతి సంఘం అభివృద్ధికి కేడీసీసీ బ్యాంకు తోడ్పాటు అందించాలని కోరారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకుల చైర్మన్ కోడూరి రవీందర్ రావుమాట్లాడుతూ సహకార బ్యాంకులు భారతదేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని అప్పులుతీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సహకార బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రవీందర్ గౌడ్ భీమదేవరపల్లి జడ్పీటీసీ రవి, ఎంపీపీ మేకల స్వప్న వైస్ చైర్మన్ తంగడ నగేష్ సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ శేషగిరి సంర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు యాదవ్ ఎల్తురి స్వామి వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు బ్యాంక్ డైరెక్టర్లు బరీదుల రాజీరెడ్డి మంతుర్తి సమ్మయ్య డైరెక్టర్ పోచయ్య ఉప్పు మహేందర్ రెడ్డి సీఓ తిరుపతి శివా సురేష్ మొదలగు డైరెక్టర్‌లు హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కులను ఎమ్మెల్యే సతీస్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించారు.



# సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి**

**: డాక్టర్ జి. మోహన్ రావు**

*పోచమ్మమైదానం, ఆగష్టు 24, ప్రభాతవార్త*

వర్షాకాలంలో దోమలతో మలేరియా, టైఫాయిట్, డెంగ్యూ విషజ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రభవిల్లే కాలుష్యంతోపాటు వాతావరణం మార్పుల దృష్ట్యా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబవిల్లే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ జి.మోహన్ రావు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు మాస్కులు ధరించాలని, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో వాడని వస్తువులలో నీరు నిల్వకుండా చూసుకొని, ఇళ్లలోని మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సేఫ్టీ ట్యాంకులను తప్పకుండా శుభ్రం చేయించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి రోజు ఉదయం గోరువెచ్చని నీళ్ళు తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుందని మంచి నీటిని వేడిచేసి చల్లారాక తాగడం ద్వారా అందులోని చెడు బ్యాక్టీరియా నశించే అవకాశం లేకపోలేదని, అలాగే ప్రస్తుత జీవన విధానాలో చాలా మార్పు లు వచ్చాయని ఇందులో భాగంగానే ప్రజలు బయట తయారు చేసే, ఫాస్ట్ ఫుడ్, ఇతర ఆహార పదార్థాలకు అలవాటు పడ్డారని ఇది మన శరీరానికి ఏమాత్రం ఆరోగ్యకరమైనవి కావని, సాధ్యమైనంత వరకు ఇంటిలో స్వయంగా తయారు చేసిన ఆహార పదార్థాలే ఉత్తమమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో వినియోగదారుల నిస్సహాయతను ఆసరాగా తీసుకొని కొందరు వ్యాపారస్తులు వారి వ్యాపార స్వలాభం కోసం నాణ్యత కలిగిన కొన్ని ఆహార వస్తువులకు బదులుగా అదే పేర్లతో నకిలీ వస్తువులను మార్కెట్‌లో అమ్ముతున్నారని తద్వారా వీటివల్ల రపజల ఆరోగ్య జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు ఉదయాన్నే వ్యాయామం, యోగ లాంటివి అలవాటు చేసుకుని మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని, అలాగే జ్వరం, జలుబు, దగ్గు, ఒంటి నొప్పులు రెండు రోజులకు పైన ఉన్నవారు దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి వెళ్ళి తప్పనిసరిగా వైద్యుల సలహాలతో చికిత్స పొందాలని సూచించారు.



# నలుగురు దారి దోపిడి దొంగలు అరెస్టు

**-వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్**

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

వరంగల్ డివిజన్ మీల్స్ కాలనీ పరిధిలోని నిత్యం దారి దోపిడీకీ పాల్పడుతున్న నలుగురు దొంగలను మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ముష్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని నిందితులనుంచి ఒక ఆటో మొబైల్, సుమారు పదమూడు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ వివరాలు వెల్లడిస్తూ నగరానికి చెందిన షేక్ రబ్బానీ (21), సావల రాకేష్ (21), అబ్బోజు పృథ్వీ (21), ఎండీ స్వామియోద్దీన్ (21)లపై మహమ్మద్ నజీరుద్దీన్ ఫిర్యాదు మేరకు నిందితులు వరంగల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలోని రోడ్డు పక్కకు నిలిపి పడుకోగా గత రాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు ఒక ఆటోలో లారీ వద్దకు వచ్చి లారీలో పడుకున్న ఫిర్యాది మహమ్మద్ నసీరుద్దీన్‌ను కర్రలతోకొట్టి, గాయపరిచి బలవంతంగా అతనిని బెదించి అతని జేబులో ఉన్న ఎనిమిది వందల రూపాయలు నగదు, హెడ్ ఫోన్, క్యాబినెట్‌లో పెట్టిన రెడ్మి నోట్ 8సెల్‌ఫోన్ 18వేల విలువగలదానిని బలవంతంగా లాక్కొని వెళ్లిపోయారు. గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు సుమారు 20 నుంచి 30 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉంటారు. నక్కలపల్లి నరగామశివారున ఆటో ఆపి అతనిని కొట్టి లాక్కొని వెళ్లారు. వీరిపై మామునూర్ స్టేషన్‌లో కేసు నమోదుఅయింది. ఈ సమావేశంలో ఎస్సై అనిల్, సిబ్బంది రమేష్ చిరంజీవి, బావు సింగ్ తదితరులున్నారు.



# ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పితృవియోగం

**-నివాళులర్పించిన బీజేపి నాయకులు గంటా రవికుమార్**

*ఖిలావరంగల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

మాజీ మంత్రి హుజురాబాద్ నియోజకవర్గ బీజేపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య (104) బుధవారం పరమపదించారు. విషయం తెలిసిన వరంగల్ తూర్పు నియోజకవర్గం బీజేపి నాయకులు గంటా రవికుమార్ కమలాపూర్ వారి గృహాన్ని సందర్శించి ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

# వీఆర్‌ఏల డిమాండ్లను నెరవేర్చాలి

**-వీఆర్‌ఏల మండల అధ్యక్షులు సంపత్**

**ఒంటికాలిపై నిరసన తెలిపిన వీఆర్‌ఏలు**

*వర్ధన్నపేట,ప్రభాతవార్త*

వీఆర్‌ఏల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరా చ్చలని వీఆర్‌ఏల మండల అధ్యక్షులు కే సంపత్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తాహశీల్దార్‌కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు ప్రభుత్వం తమ డిమాండ్లను తీర్చాలని ఒంటి కాలిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీసాక్షిగా సీఎం కేసీఆర్ వీఆర్‌ఏలకు హామీలు ఇచ్చి గాలికి వదిలేయడం సరైంది కాదన్నారు.అనంతరం జిల్లా జేఏసీ కో-కన్వీనర్ పూజారి సురేష్ ఆధ్వర్యంలో వీఆర్‌ఏ మండల జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు.వీఆర్‌ఏ జేఏసీ చైర్మన్ కే.సంపత్,కో-చైర్మన్ స్వాతి,ప్రధాన కార్యదర్శి ప్రవీణ ్,కన్వీనర్ సాంబరాజు,కో-కన్వీనర్లుగా సంజీవ,పృధ్వీ,నాగమణి,పద్మ,యుగేందర్,యాకయ్య,ప్రతిభ,నాగరాజు,అభిషేక్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు,తదితరులు ఉన్నారు.

# శ్రావణమాసంలో రజకుల కులదైవం శ్రీ మడేలయ్య ఉత్సవాలు

**-ప్రారంభించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

*పోచమ్మమైదానం, ఆగష్టు 24, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని



రజకుల కులదైవం అయిన శ్రీ మడేలయ్య ఉత్సవాలు గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో రజక కుల పెద్దలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రావణమాసం సందర్బంగా బుధవారం మడివేలయ్య సన్నిధిలో నిర్వహించిన ఉత్సవాలకు ముఖనయ అతిథిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుల బాంధవులు విచ్చేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ముందుగా కుల బంధువులకు మడేల య్య స్వామి ఆశీస్సులతో శ్రావణమాసం మడేలయ్య ఉత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరిస్తున్న కుల బాంధవ్యులకు, ప్రతి ఒక్కరి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బస్వరాజు కుమారస్వామి, బస్వరాజు శిరీష శ్రీమాన్, బస్వరాజ్ కుమార్ పెద్ద, మాజీ కార్పోరేటర్ యెలగం శ్రీనివాస్, బస్వరాజు కిరణ్, సుధాకర్, రజక కులపెద్దలు, కుల బాంధవ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా పోచమ్మతల్లిబోనాలు

*ఎల్కతుర్తి, ఆగష్టు 24, ప్రభాతవార్త*

ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో శ్రావణ మాసంలోజరిగే ఎల్లమ్మతల్లి బోనాలు గత 15 రోజుల నుంచి నడుస్తున్న క్రమంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా లాస్ట్ రోజున దామెర గ్రామంలో అట్టహాసంగా రోడ్లమీద డప్పు చప్పుల్లతో శివసత్తులు నృత్యాలుచేస్తూ అమ్మ వారికి కోడిపుంజు బెల్లం సాకాలతో బోనాలు ఎత్తుకొని అమ్మవారి వద్దకు వెళ్లి మొక్కులను అమ్మవారికి మనస్ఫూర్తిగా ఆడపడుచులు సమర్పించారు.



# జనగామ వార్త

## కేసులునమోదు చేయాలని బీజేపీ నాయకుల ఫిర్యాదు



**జఫర్‌గడ్, ఆగస్టు24, ప్రభాతవార్త:** స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఆరూరి విశాల్‌పైన కేసునమోదు చేయాలని జఫర్‌గడ్ పోలీసుస్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, మాజీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతసాంబమూర్తి, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజీనామా చేయాలని, కవిత ఇంటిముందు శాంతియుతంగా బీజేపీనాయకులు నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు బీజేపీ నాయకులపైన లాఠీచార్జి చేయడం నిరసిస్తూ స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పామునూరు గ్రామంలో ప్రజాసంగ్రామ యాత్ర శిబిరం వద్ద శాంతియుతంగా ధర్మదీక్ష చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని ఖండించారు. జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్, కూనూరు గ్రామంలో బీజేపీ పార్టీ ఫ్లెక్సీలను ధ్వంసం చేసి నిప్పంటించిన టీఆర్ఎస్ నాయకులను దగ్గర ఉండి ప్రోత్సహించిన ఎమ్మెల్యే రాజయ్య, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కుమారుడు విశాల్‌పై కేసునమోదు చేసి చట్టపరమైన చరయలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తౌటి సురేష్,మాజీ మండల అధ్యక్షుడు మధన్‌మోహన్, ఎండి.వలిపాషా, సోషల్‌మీడియా కన్వీనర్ పులి శ్రవణ్‌కుమార్, మారపాక రవి, శక్తికేంద్ర ఇన్‌చార్జి మేకల పవన్‌యాదవ్, ఆంజనేయులు, కట్ట సురేందర్, ప్రేమ్, సురేష్ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**బచ్చన్నపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలుపరిష్కరించాలని ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, పధోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బచ్చన్నపేట మండలంలోని వివిధ పాఠశాలలో సంఘం సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2015సంవత్సరంలో పదోన్నతులు ఇచ్చి మళ్ళీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం, 2018లో బిదిలీలు జరిగి మళ్లీ జరగకపోవడం ఉపాధ్యాయులను మోసం చేయడమేనన్నారు. పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ అలాగే మిగిలిపోయిందన్నారు. మోడల్‌స్కూల్‌లు ప్రారంభమైనప్పటి నుంచి ఆ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు కానీ బదిలీలు కానీ చేపట్టలేదన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను మోడల్‌స్కూల్ వసతి గృహ విధుల నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. 317జీవో ద్వారా అన్యాయం జరిగిన ఉపాధ్యాయులందరి సమస్యలు పరిష్కరించి వారికి తగిన ఉపాధ్యాయులందరి సమస్యలు వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వారివారి సొంత జిల్లాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడునెలలు గడిచినా కూడా చాక్‌పీస్‌లకు కూడా ఒక్కరూపాయి కేటాయించకుండా పాఠశాల బ్యాంక్ అకౌంట్‌లను రద్దుచేసి తాత్సారం చేస్తున్న ప్రభుత్వం ఈ సమస్యలన్ని పరిష్కరించి ప్రనభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటేశ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, కనకయ్య, సంఘ బాధ్యులు గొట్టెకనకయ్య, శ్రీధర్, నర్సయ్య, యాదగిరి, శేకరయ్య, శ్రీధర్, నర్సయ్య, యాదగిరి, శ్రీనివాస్ బాలకిషన్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

### ప్రత్యేక అర్చనలు.. పూజలు, అన్నదాన కార్యక్రమం



**రఘునాథపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన రఘునాథపల్లిలో శ్రీమహాదేవ స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా చేపట్టిన శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠను బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, అప్పయ్యశాస్త్రీ నేపథ్యంలో ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస శర్మ ప్రత్యేక పూజలు, అర్చన అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హోమాలు జరిపారు. ఈసందర్భంగా అర్చకులు శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ దాత బచ్చు చిరంజీవులు-బాలేశ్వరి దంపతులు, వారికుమారుడు బచ్చుశ్రీధర్ ప్రియాంక దంపతులు కుటుంబ సభ్యులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, ఎస్ఐ వీరేందర్, శ్రీమహాదేవస్వామి దేవాలయం చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్ గుప్తా, కూరెళ్ల వేదకుమార్ దంపతులు, కూరెల్లి వినయ్‌కుమార్‌తోపాటు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ఓరుగంటి శంకర్‌లింగం, బచ్చుశ్రీనిఆస్, తుమ్మలపల్లి సోమేశ్వర్, లగిశెట్టి లింగయ్య, కాసం సుకుమార్‌గుప్తా, కూరెళ్ల చిన్నఉపేందర్, గందె రవీందర్, గందె వీరయ్య, ఎం.నాగరాజు, ఎం.సంతోష్, ఎం.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రతీ పాఠశాలలో పారిశుధ్యకార్మికుడిని నియమించాలి



**పాలకుర్తి, ఆగస్టు24, ప్రభాతవార్త:** ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికుడిని నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇ.అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలు సందర్శించి టీపీటీఎఫ్ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన సరెండర్, మెడికల్, పీఆర్‌పీ ఏరియర్స్, సప్లమెంటరీ బిల్లులు నెలల తరబడి వేచిచూడాల్సి వస్తుందన్నారు. వేతనంపై ఆధారపడి జీవనం సాగించే ఉపాధ్యాయులకు రావాల్సిన బిల్లులను సైతం సక్రమంగా చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. కేంద్రంప్రకటించిన మూడు డీఏలను రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన నిష్పత్తికి అనుగుణంగా మూడు డీఎలను వెంటనే ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి.వెంకటనర్సయ్య, శేషగిరిరావు, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులు అభివృద్ధికి సహకరించాలి




**బచ్చనపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** గ్రామస్థులు అందరు గ్రామాభివృద్ధికి సహకరించాలని మండలంలోని సాల్వాపూర్ గ్రామసర్పంచ్ కీసర లక్ష్మి అన్నారు. బుధవారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ గ్రామంలో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీళ్లు పడుతూ వందశాతం దక్కేలా ఆయా పరిధి వాచర్లు చూడాలన్నారు. అలాగే గ్రామంలో గుర్తించిన ప్రదేశాలలో మొక్కలను నాటాలని, గ్రామస్థులు తమ ఇంటి, నల్లా పన్నులను సకాలంలో చెల్లించి జీపీ సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## నవాబుపేట గ్రామంలో పోచమ్మగుడిచుట్టూ ట్రాక్టర్లతో ప్రదక్షిణలు



**లింగాలఘణపురం, ఆగస్టు24, ప్రభాతవార్త:** మండలంలోని నవాబుపేట గ్రామంలో వీరాంజనేయస్వామి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బీమకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ దేవాలయం చుట్టూ తిరగడానికి ట్రాక్టర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. పూర్వకాలంలో ఆనవాయితీ ప్రకారం పోచమ్మ గుడిచుట్టూ తిరగడానికి రైతులు ఎడ్లబండ్లను తిప్పేవారని ఇప్పుడు అదే ప్రకారం ఎడ్లబండ్లకు బదులుగా ట్రాక్టర్లను పోచమ్మ దేవాలయం చుట్టు తిప్పేందుకు గాను 25ట్రాక్టర్లను తెప్పించి దేవాలయం చుట్టు తిప్పించారని తెలిపారు. ఈసందర్భంగా పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## బండిసంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా నల్లబ్యాడ్జీలతో ధర్నా



**బచ్చన్నపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో ప్రజాసంగ్రామయాత్రలో బండిసంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా నల్లబ్యాడ్జీలతో బీజేపీ నాయకులు ధర్నాచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి మాట్లాడుతూ తెరాస ప్రభుత్వ అవినీతి, అక్రమాలు ప్రజలకు ప్రజాసంగ్రామ యాత్ర ద్వారా వివరిస్తున్నందున ప్రనజాసంగ్రామ యాత్ర రథసారధి బండిసంజయ్‌ని అక్రమ అరెస్టు చేశారన్నారు. ఈ అరెస్టుకునిరసనగానే నల్లబ్యాడ్జీలతో ధర్నాచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నాగేష్, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు ఉమ్మెత్తల మల్లారెడ్డి, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారుమహేష్, బూత్ అధ్యక్షులు జలంధర్, మెడల్పాటి రమేష్, రాములు, చంద్రమౌళి, ఎల్లేశ్, రాంబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు విద్యుత్‌సమస్యపై రైతుల వినతి

**జఫర్‌గడ్, ఆగస్టు24, ప్రభాతవార్త:** జఫర్‌గడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికిచెందిన పలువురు గ్రామ రైతులు స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి తిమ్మాపూర్ గ్రామంలో వ్యవసాయ బావులవద్ద గల ఓవర్‌లోడ్ ఎలక్ట్రిసిటి సమస్యలు పరిష్కరించుటకు ఎమ్మెల్యేకు విన్నవించినట్లు తెలిపారు. అందుకుస్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారి డీఈతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా తిమ్మాపూర్ గ్రామ రైతులు వారికి ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారమైనందున హర్షం వ్యక్తంచేశారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుతో మహారాష్ట్ర ప్రజలకు తీవ్ర ద్రోహం

## సిరివంచలో కొనసాగుతున్న ఆందోళనలు

## కేసిఆర్ డౌన్‌డౌన్, ముర్దాబాద్ అంటూ నినాదాలు

**మహదేవపూర్, ఆగష్టు 24, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మహారాష్ట్ర ప్రజలకు తీవ్ర ద్రోహం చేసిందని ముంపు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మహారాష్ట్రలోని సిరివంచ, నగరం, రామంజపురం, చింతలపల్లి, మద్దికుంట, జానంపల్లె, పెంటిపాక, వడిదేం, అంకిసా, ఆసరెల్లి తదితర గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ ధర్నాను నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మేడిగడ్డ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కు వ్యతిరేకంగా పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రజలు రిలే నిరాహార దీక్షలు బుధవారంతో రెండవ రోజుకు చేరుకుంది. మేడిగడ్డ బ్యారేజ్‌తో తమ పంట భూములు నీట మునిగి తీవ్రంగా నష్టపోతున్నామని గడ్చిరోలి జిల్లా సిరోంచ తాలుకలోని ముంపు గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన బాట పట్టారు. సిరోంచ తాలుక కేంద్రంలో పురవీధుల గుండా మేడిగడ్డ బ్యారేజ్‌కు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రభుత్వం, సిఎం కేసిఆర్ డౌన్ డౌన్, ముర్దాబాద్ అంటూ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ కింద బైఠాయించి రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మహారాష్ట్ర సిరోంచ తాలుకకు చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ..మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం కోసం నామ మాత్రంగానే భూసేకరణ నిర్వహించారని, సిరోంచ తాలుకలో గత 3సంవత్సరాల నుంచి భూసర్వే కంటే రెట్టింపు భూములు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాలు వెంటనే మళ్లీ సర్వే నిర్వహించి, నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌లోని మధ్య గేట్లు మాత్రమే ఎత్తాలని, చివరి గేట్లు ఎత్తడంతో మహారాష్ట్ర వైపె ఎక్కువ భూమి కోతకు గురవుతుందని, పంటలు నీట మునగకుండా కరకట్టా పూర్తిగా నిర్మించాలని బాధిత రైతులు పేర్కొన్నారు.








# కేసిఆర్ ఓటమి భయంతోనే యాత్రను అడ్డుకున్నారు

## బండి సంజయ్ అరెస్ట్ పూర్తిగా ప్రజా విరుద్ధం

## లిక్కర్ స్కాంలో కవితపై సమగ్ర విచారణ చేయించాలి

## బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి

**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త**

బిజేపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కాటారం మండల బిజేపి పార్టీ కార్యాలయంలో మౌన దీక్షను చేపట్టి నిరసన వ్యక్తం చేసినట్లు బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రజాసంగ్రామ యాత్రను విచ్చిన్నం చేసి, బండి సంజయ్‌ని అరెస్ట్ చేసి గృహ నిర్బంధం చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ప్రజాసంగ్రామ యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, మునుగోడులో బిజేపి పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందనే అక్కసుతో సిఎం కేసిఆర్ బండి సంజయ్‌ని అరెస్ట్ చేపించినట్లు ఆరోపించారు. రాష్ట్రంలో బిజేపి పుంజుకుంటున్న తరుణంలో ఎలాగైనా ఆపాలని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్ట్‌ను చేపించారన్నారు. కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తాడని సర్వేలన్ని తేల్చి చెప్పాయని, అసెంబ్లీ సాక్షిగా అవినీతికి పాల్పడితే కన్న కూతును, కొడుకును సైతం విడిచి పెట్టమని కేసిఆర్ అన్నట్లు గుర్తు చేశారు. గత రెండు రోజులుగా కల్వకుంట్ల కవితపై లిక్కర్ స్కాం ఆరోపణలు వస్తున్నాయని, వీటిపై స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని బిజేపి పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో కేసిఆర్ సర్కార్ అక్రమ అరెస్ట్‌లు, అరాచక దాడులు, నిరంకుశత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో బుద్ది చెప్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం,మైనార్టీ మోర్చ మండల అధ్యక్షుడు ఎస్కే వస్తాద్, కాటారం పట్టణ యూత్ అధ్యక్షుడు జాడీ లక్ష్మణ్, మండల కార్యదర్శి బౌతు రవి, బూత్ అధ్యక్షుడు మల్కా మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాన్ని ఆదుకోవాలి..



**పలిమెల, ఆగష్టు 24, ప్రభాతవార్త**

ముంపు ప్రాంతాన్ని ఆదుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ టిఆయస్ దివాకరకు ఎంపిపి కురుసం బుచ్చక్క బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ముంపుకు గురైన పలిమెల మండలంలో ప్రతి ఒక్క కుటుంబానికి రూ.10వేలు నష్ట పరిహారాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కుటుంబాలకు మాత్రమే పరిహారం అందించారని ఆరోపించారు. మిగతా కుటుంబాలకు కూడా సకాలంలో నష్టపరిహారం చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ టియస్ దివాకరను నేరుగా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఫోన్ ద్వారా సమస్యని వివరించి వినతిని అందజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బోగిరి లచ్చయ్య తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామ కమిటీ పరామర్శించారు. ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు దశదిన కర్మ సందర్భంగా రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చిట్యాల చంద్రయ్య తెలిపారు.

# బండి సంజయ్‌ని కలిసిన బిజేపి నాయకులు

**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త**

బిజేపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ని మరియు బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంటస్వామిని బుధవారం కరీంనగర్‌లోని బండి సంజయ్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు బిజేపి పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మహదేవపూర్, పలిమెల మండలాల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, కోయల్‌కార్ నిరంజన్, పలిమెల ప్రధాన కార్యదర్శి బాలు తదితరులు ఉన్నారు.



# ఏఐఎస్ఎఫ్ మహాసభను జయప్రదం చేయాలి




**భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర మూడవ మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు సోత్కు ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 26,27,28 తేదీలలో కొత్తగూడెంలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు ప్రవీణ్‌కిరణ్, నేరేళ్ల జోసెఫ్, రాజశేఖర్, పవన్, ప్రియాంక, ప్రత్యూష, భవాని, స్వాతి, అశ్విని, రాజేశ్వరి, సుమ పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలి

## పశు వైద్యాధికారులు డా. రాకేష్ శర్మ, డా.అభిషేక్

**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త**

కాటారం మండలంలో ఉన్నటువంటి గొల్ల కురుమ యాదవులు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని కాటారం మండల పశు వైద్యాధికారులు డా.రాకేష్ శర్మ, డా.అభిషేక్ తెలిపారు. ఈనేపథ్యంలో మండలంలో 358మంది లబ్దిపొందాల్సి ఉందని, కావున లబ్దిదారులు కాంట్రిబ్యూషన్ 43750రూపాలయ ఆర్‌టిజిఎస్ పూపకంగా తమ సొంత అకౌంట్ నుండి వర్చువల్ ఐడి రూపకంగా ఇచ్చినటువంటి యాక్సిస్ బ్యాంక్ అకౌంట్లో జయ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒక లబ్దిదారుడు ఒక యాక్సిస్ బ్యాంకు అకౌంట్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున యాదవులు గమనించి ఇచ్చినటువంటి యాక్సిస్ బ్యాంక్ అకౌంట్లో జమ చేయాలని, ఏదైనా సందేహాలు ఉన్నా పశు వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు.

# వినూత్నంగా ఆవుకు విన్నవించిన విఆర్ఏలు

## 31వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె

**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త**

విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంకి 31వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలో విఆర్ఏలు ఆవుకు సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని విఆర్ఏలు వినతి పత్రాన్ని అందించి తమదైన శైలీలో నిరసించారు. ఈసందర్భంగా విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్ మాట్లాడుతూ..తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కాకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. 31రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. ఈనిరసన కార్యక్రమంలో బొడ్డు సతీష్, రమాదేవి, వట్టి లక్ష్మయ్య, రాజశేఖర్, రాజేశ్వర్, సమ్మయ్య, రాకేష్, నరేష్, వెంకటస్వామి, లక్ష్మీ, కళ, శ్రీకళ, పోచయ్య, రఘురాం, మహంకాళి, మల్లయ్య , సమ్మయ్య, సురేష్, తిరుపతి పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# తెలంగాణలో విషం చిమ్ముతున్న బీజేపీ నాయకులు



భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
పచ్చని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ నాయకులు విషం చిమ్ముతున్నారని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఉత్తమ గ్రామ పంచాయతిలలో మొదటి 10 గ్రామ పంచాయతీలు తెలంగాణకే దక్కాయని అన్నారు. భారత దేశ సగటు ఆదాయంలో తెలంగాణ సగటు భూమిక పోషించి జీడీపీలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఈ క్రమంలో యాత్రలో పేరుతో బీజేపీ నాయకులు ప్రజలపై విషం చిమ్ముతున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని, అదే విధంగా రైతు బందు, భీమా అమలు చేస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని పట్టకుండా ఎంఎల్‌సి కవిత ఇంటిపై దాడిచేయటం సరికాదన్నారు. కేసిఆర్ కుటుంబాన్ని అబాసుపాలు చేసేందుకు లీకుల పేరుతో అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బీజేపీ నాయకులకు త్వరలో గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్‌లు సిరుప అనిల్, బద్ది సమ్మయ్య, ముంజాల రవీందర్, గడ్డం కుమార్‌రెడ్డి, బుర్ర రాజు, కరాటే శ్రీను, గాదే రఘు, రాకేష్ పాల్గొన్నారు.

## కవితపై ఆరోపణల పట్ల నిరసన




భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
తెలంగాన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై బీజేపీ నాయకులు చేసిన అసత్యపు ఆరోపణలను ఖండిస్తూ బుధవారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. కవితపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఆ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరటి అభిలాష్‌రెడ్డి, సందీప్‌గౌడ్, బద్దెల వంశీ, సాయికుమార్, మేకల ప్రశాంత్, సంతోష్, పవన్, వినయ్ వర్మ, ప్రదీప్‌రెడ్డి, ప్రశాంత్, మున్వర్, సన్ని, జనార్ధన్ పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
భూపాలపల్లి మండలం కొత్తపల్లి (ఎస్ఎం), చిట్యాల మండలం దూత్‌పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యేను బహిష్కరించాలి




భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీజేపీ ఎంఎల్ఏ రాజాసింగ్‌ను బహిష్కరించాలని, శాసనసభ సభ్యత్వం నుండి తొలగించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రామిక భవనంలో బుధవారం కే రాజయ్య అధ్యక్షతన సమావేశం జరుగగా బందు సాయిలు మాట్లాడారు. బీజేపీ ఎంఎల్ఏ రాజాసింగ్ మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నందున ఆయన సభ్యత్వంను తొలగించాలని, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, రాజేందర్, కిరణ్, దేవేందర్, వినయ్, శ్రీకాంత్, శిరీష, రజనీకాంత్, రామస్వామి పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఫిట్ కమిటీ ఎన్నిక



భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో ఫిట్ కమిటిని నియమించినట్లు ఏరియా వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు తెలిపారు. ఫిట్ కమిటీ ఎన్నికకు ఎన్నికల ఇంచార్జీగా లైజన్ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర్‌రావు వ్యవహరించగా ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేటికే 1వ గని ఫిట్ సెక్రటరిగా కాపు శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరిగా పులిపాక సంపత్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరిగా గూడెపు రాజేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం బ్రాంచీ కార్యదర్శి కిష్టస్వామి, రాయమల్లు, శ్రీనివాస్, లక్ష్మన్‌రావు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ




భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
భూపాలపల్లి పట్టణంలోని అమృతవర్షిణి అక్షర స్వచ్చంద సేవా సంస్థలో చింతనిప్పుల వెంకన్న అయిన కీర్తిశేషులు అయిన చింతనిప్పుల లక్ష్మి స్వర్గస్తురాలై 6వ సంవత్సరంగ గడచినా కారణంగా వృద్దులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ నరేష్‌లె పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బళ్లారి శ్రీనివాసరావును తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ నాయకులు బుధవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి, నాయకులు బడితెల సమ్మయ్య, రత్నం సమ్మిరెడ్డిలతో పాటు బ్రాంచీ కమిటీ నాయకులు, ఆయా గనుల ఫిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## ధనలక్ష్మి మండల సమాక్య సర్వసభ్య సమావేశం



టేకుమట్ల, ఆగస్టు 24, ప్రభాతవార్త
టేకుమట్ల మండల కేంద్రంలోని ధనలక్ష్మి మండల సమైక్య మాజీ అధ్యక్షురాలు రేణికుంట్ల రజిత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మండల సమైక్యంలో గత సంవత్సరం జరిగిన, లావాదేవీలను అధ్యక్షరాలు రజిత చదివి వినిపించడం జరిగినది. అనంతరం ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి , జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహిళలు పొదుపు సంఘాలుగా ఏర్పడి వారి యొక్క ఆర్థిక మరియు సామాజిక సమస్యలను అతిక్రమించి పురోగమనిస్తున్నారు. రాబోయే కాలంలో మండలంలో చిన్న చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటు చేసుకొని మరింత ఆర్థిక అభివృద్ధి చెందాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి ఐలయ్య రామకృష్ణాపుర్ టి సర్పంచ్ గునిగంటి మహేందర్, ఏపిఎం రమేష్ సీసీలు రాజేందర్ మంజుల, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, వివోఏలు పాల్గొన్నారు.

## జీఎంను సన్మానిస్తున్న ఐఎన్‌టియుసి నాయకులు



భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బళ్లారి శ్రీనివాసరావును ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ శాలువా కప్పి సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అధ్యక్షత వహించగా సెంట్రల్ కమిటీ నాయకులు సిద్దంశెట్టి రాజమౌళి, గుమ్మడికుమారస్వామి, కాంపెల్లి సమ్మయ్య, పసునూటి రాజేందర్, దేవి భూమయ్య, రఘుపతిరెడ్డి, నరేందర్, వికాస్‌కుమార్‌యాదవ్, పవన్‌కుమార్, సదానందం, భూపాలపల్లి బ్రాంచీ నాయకులు బొడ్డు అశోక్, మదుకర్‌రెడ్డి, బి రాములు, రాజయ్య, వేణుగోపాల్, శనిగరపు శ్రీనివాస్, కృష ్ణ, గట్టు రాజు, రాయమల్లు, సంది జనార్ధన్, శ్రీనివాస్, రాయగట్టు, లక్ష్మినారాయణ, భాస్కర్, భద్రయ్య, కుమారస్వామి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయగీతాన్ని ఆలపించాలి

భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త
భూపాలపల్లి పట్టణంలో ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జాతీయ గీతం జనగణమనను ఆలపించాలని సీఐ రాజిరెడ్డి కోరారు. పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్, జయశంకర్ సెంటర్, ఊర్వశీ ధియోటర్, రాజీవ్ చౌక్ వ ద్ద ఉదయం 8 గంటలకు జాతీయ గీతంను ఆలపించే విధంగా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేసిందని అన్నారు. జాతీయ గీతం వచ్చే సమయంలో ప్రతి ఒక్కరు జాతీయ గీతంను ఆలపించాలని కోరారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి

*గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఏకరూపదుస్తులను మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన



దుస్తుల పంపిణి కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ధనికపేద, కులమతాల తారతమ్యాలు లేకుండా ఏకరూప దుస్తులు విద్యార్థుల మద్య తేడాలు చూపకుండా క్రమశిక్షణ కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు మద్యాహన భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు రాష్ట్రప్రభుత్వం అందిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు భోజ్యానాయక్, ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## ఉపాద్యాయుడిని యదావిధిగా కొనసాగింపచేయాలి

*గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:*
కొత్తతండా ఇంధిరానగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాద్యాయుడిని వేరే పాఠశాలకు బదిలీ చేయకుండా యదావిధిగా



కొనసాగించాలని మాజి ఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకటాల్ గ్రామస్తులతో కలిసి జిల్లా విద్యాశాఖాధికారి, ముల్కనూరు కాంప్లెక్స్ హెచ్ఎంను వినతి పత్రంలో కోరారు. ఈసందర్భంగా ఎంపిటిసి వెంకట్‌లాల్ మాట్లాడుతు కొత్తత ండా ఇంధిరానగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తక్కువ పిల్లలున్నారనే కారణంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాద్యాయుడిని మరోక పాఠశాలకు కెటాయించడం జరిగిందని, దీనిమూలంగా పాఠశాల మూతపడే అవకాశముందని సూచించారు. ఇకవేళ పాఠశాల మూతపడిన యెడలా ఇక్కడి పిల్లలు మరోక పాఠశాలకు 2కీమి నడిచి వెళ్ళాల్సి దుస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామంలోని పిల్లలు, తల్లిదండ్రులను దయతలిచి ఉపాద్యాయుడిని యదావిదిగా కొనసాగించి పాఠశాల మూతపడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ద్వారా వినతిపత్రంలో కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాంజీ, గ్రాస్తులు ఎం.రవి, లక్ష్మి, ప్రియాంక, వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు

*గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన ప్రజలు బుధవారం ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్దలతో ఘనంగా బోనాలు సమర్పించారు. బోనం వండి కాలనీలోని ప్రతి ఇంటి నుండి బోనం



నెత్తినభూని డిజే, డప్పు వాయిద్యాలు, అమ్మవారి పూనకాలతో బయలు దేరిన బోనాల కార్యక్రమాన్ని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఉపసర్ప ంచ్, వార్డుసభ్యులు, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, ఎమ్మార్పిఎస్ నాయకులు గినా న్నరపు మురళి తారక రామారావు, కాలనీ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ప్రారంభమైన బోనాలు ప్రధాన పురవీధుల గుండా బయలు దేరి వ్యవసాయమార్కెట్‌లోని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమ చీరసార సమర్పించి, కోళ్ళనుబలిచ్చి భక్తిగా మొక్కులు తీర్చుకొని పిల్లలను అందరిని చల్లగా చూడాలని పాడిపంటలతో సుఖసంతోషాలతో కుటుంబాలు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏసుమల్ల రాజశేఖర్, బుజ్జిబాబు, లెనిన్, వార్డు సభ్యురాలు కళ్యాణి, ఝాన్సిరాణి, ఎల్లయ్య, మహిళలు, యువత, పిల్లలు, పెద్దలు, తదితరులున్నారు.

## బైక్‌నుండి జారిపడి మహిళ మృతి

*గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:*
ద్విచక్రవాహనంపై నుండి జారిపడి వివాహిత మహిళ మృతి చెందిన విషాధసంఘటన మండల పరిధి తిర్లాపురం గ్రామం సమీపంలో బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి గండి గ్రామానికి చెందిన గుగులోత్ అనూష(20) తన తల్లిగారి మేకలతండా గ్రామానికి వెళ్ళి తిరిగి అత్తవారి గ్రామం గండితండాకు ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో తిర్లాపురం గ్రామం పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్నట్లుండి బండిపై నుండి జారిపడటంతో తలకు బలమైన గాయాలు అయ్యాయని తెలిపారు. హుటాహుటీనా అంబులెన్స్‌లో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మార్గమద్యలోనే మృతిచెందిందని నిర్ధారించారని పెర్కోన్నారు. దీంతో గండితండా గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి ఇద్దరు కుమారులున్నారు, తల్లిమృతి చెందడాన్ని కుటుంబ సభ్యులు పిల్లలను చూపిస్తు రోదిస్తున్న తీరు పలువురిని కంట తడిపెట్టించాయి.

## విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి

*గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:*
విద్యార్థుల సమస్యలపై ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అద్యక్ష, కార్యదర్శులు సిహెచ్ గణేష్, సోమపాపన్న బుధవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో మినిష్టర్స్ క్వార్టర్స్‌ను ముట్టడించడం జరిగిందని పెర్కోన్నారు. ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న 40మంది విద్యార్థి నాయకులను అరెస్ట్ చేశారని, అరెస్ట్‌చేసి పిడిఎస్‌యు నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వీరభద్రం మరణం పార్టికి తీరనిలోటు

*గార్ల, ఆగష్టు24 ప్రభాతవార్త:*
మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన సిపిఎం గ్రామశాఖ సభ్యులు మేకల వీరభద్రం ఇటివల అనారోగ్యంతో మరణించడం పార్టికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీతంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టి చేసిన పోరాటాలలో ఆయన చురుకుగా పాల్గొని పోరాటాలు చేశారన్నారు. ఎన్నిఅడ్డంకులు ఏర్పడినా నిశ్చలంగా పార్టిలో కొనసాగుతు పార్టి బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని, తుదిశ్వాస వరకు పార్టికి ఎనలేని సేవలందించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాటాలు సాగించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అన్నారు. ఆయన కుటుంబానికి పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని సూచించారు. ఈకార్యక్రమంలో గడ్డిపాటి రాజారావు, ఎం. గిరిప్రసాద్, కందునూరి ఈశ్వరలింగం, వంగూరి వెంకటేశ్వర్లు, అలవాల రామకృష్ణ, సత్యవతి, కైబాబు, బుజ్జి, వీరభద్రం, నాగేందర్, వెంకటేశ్వర్లు, రేకంశ్రీను, కుటుంబ సభ్యులు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, ఉపాద్యాయ సంఘం నాయకులు మాళోత్‌శివ, మోకాళ్ళ రాంచంద్రు, బిచ్యా, తదితరులున్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజా సంగ్రామ యాత్ర జరిపి తీరుతాం

### యాత్రను కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారు.

### బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్

*వెంకటాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :*
రాష్ట్రంలో కేసిఆర్ పని అయిపోయిందని, ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరు బయటకు రావడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. బండి సంజయ్ అరెస్టుకు



నిరసనగా తాళ్లపాడు వై జంక్షన్ లో బిజెపి శ్రేణులు చేపట్టిన దీక్ష శిభిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపడుతున్న ప్రజా సంగ్రామ యాత్రను ఆపే ప్రయత్నం టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని, ఎట్టి పరిస్థితిలో యాత్రను ఆపే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్రలో బిజెపి కి పెరుగుతున్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక టిఆర్ఎస్ కిరాయి గుండాలు, పోలీసులతో కలిసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సిఎం కేసిఆర్ నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ఆయన చేసిన అవినీతి అక్రమాలు బయటపడే రోజులు దగ్గర పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో యువమోర్చ మండల అధ్యక్షులు గంగుల రాజ్ కుమార్, సీనియర్ నాయకులు అల్లె శోభన్, వైదుగుల తిరుపతి రెడ్డి, యాదగిరి గౌడ్, పైడాకుల మల్లేష్, బంటు మొగిలి, రెడ్డి రంజిత్, తక్కళ్లపల్లి సుమన్ రావు, శ్రీధర్, పైడి వెంకన్న, మొలుగూరి బిక్షపతి, సురేశ్, రమేష్ పాల్గొన్నారు.

## వెంకటాపూర్ ఎస్సైగా తాజొద్దిన్

*వెంకటాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :*
వెంకటాపూర్ నూతన ఎస్సైగా తాజొద్దిన్ బుధవారం పదవీ బాధ్యతలు చెపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై రాధిక బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో తాజొద్దిన్ నియమించబడ్డారు. గతంలో ఖానాపూర్ ఎస్సైగా పనిచేసి జోనల్ బదిలీల్లో ములుగు జిల్లాకు రావడం జరిగింది. ఇటీవల జరిగిన మేడారం జాతరలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి అధికారుల మన్ననలు పొందారు. కాగా ఆయన విధుల్లో చేరిన తర్వాత రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వినతి

*వెంకటాపురం(నూగూరు)ఆగస్టు24,ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని గత నెలరోజులగా నిరసన దీక్షలు చేపడుతున్న విఆర్ఏలకు మద్దతు తెలపడంతోపాటు తమసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళలని కోరుతూ స్దాని ఎంపిడివో కార్యలయం ఎదుట అందోళనచేశారు విషయం తెలుసుకున్న ఎంపీపీ చెరుకూరి సతీష్‌కుమార్, తహాశీల్దార్ అంటి నాగరాజు వారి వద్దకు వెళ్ళి వారి వద్ద నుండి వినతిపత్రం స్వీకరించి తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం అని హమీ ఇవ్వడంతో వారు అందోళన విరమించారు ఈకార్యక్రమంలో మండల అద్యక్షుడు కంటెం బలరామ్,రజిత,వీరిష, రాజేష్,సమ్మక్క, కళ్యాణి,తిరుపతమ్మ,తదితరులు పాల్గోన్నారు.



# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**నెల్లికుదురు, ఆగష్టు 24,ప్రభాతవార్త**

బిజేపి పార్టీకి చెందిన నాయకులు తెలంగాణ ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి,నాయకులను జాతరల్లో,అంగట్లో గొర్రెలను,మేఖలను కొన్నట్లు కొనుగోలు చేసి మహారాష్ట్రలో అక ౖడెక్కడో సాధించినట్లు తెలంగాణలో బిజేపి వస్తుందన్నట్లు ప్రవర్తించడం బిజేపి మూర్కత్వమేనని,మేము ఎవ్వరి తెరువుకు పోవడం లేదని,మీరు మా తెరువుకు వస్తే ఊరుకోమని,కేసిఅర్,కేటిఅర్‌లు చూసుకొండి అంటే నియోజకవర్గంలో ఒక్క బిజేపి నాయకుడు మిగులడని మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బిజేపి శ్రేణులను హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలోని తెరాస మండల పార్టీ కార్యాలయంలో సిఎం సహయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎం సహాయ నిధి చెక్కులను అందచేశారు. అంతకుముందు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఅర్ సబ్బండ వర్గాల ప్రజలకు ఆరోగ్య శ్రీలో లేనటువంటి వా ్యదులకు సైతం సిఎం సహాయనిధితో సహాయం చేస్తూ,ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 25మందికి ర.6లక్షల 24వేల 5వందల విలువైన చెక్కులను అందచేస్తున్నామన్నారు. త్వరలో మండలంలోని ఇస్లావత్,లాస్య,నల్లగుట్ట తండాలకు రోడ్డు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.మండలంలోని అయా గ్రామాల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిర్మాణ దశలో నిలిచిపోయిన ఉన్న డబుల్‌బెడ్ రూం ఇండ్ల పనులను దసరాలోపు పూర్తి చేయాలని స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, అర్‌ఎస్ఎస్ జిల్లా కోఆర్డీనేటర్ భూక్య బాలాజీ, తొర్రూరు ఎఎంసీ వైస్ ఛైర్మెన్ విజయ్ యాదవ్, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, శ్రీరామగిరి పిఏసిఎస్ సొసైటీ ఛైర్మెన్ గుండా వెంకన్న, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, మండల ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, పిఏసిఎస్ నెల్లికుదురు డైరెక్టర్ సలుగు శ్రీనివాస్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, తెరాస మండల ప్రధాన కార్యదర్శి యాసం రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,సర్పంచ్‌లు చీకటి ప్రవీణ్, ఉబ్బని అనీల్‌లతోపాటు ఆదిరెడ్డి, నితిన్, జెల్ల ఉపేందర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల హత్యలకు కేంద్రమే బాధ్యత వహించాలి

**నెల్లికుదురు, ఆగష్టు 24,ప్రభాతవార్త**

మతం పేరుతో విద్వేషాలను రెచ్చకొడుతున్న దళితుల హత్యలకు కేంద్రమే బాద్యత వహించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఈ మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... రాజస్ధాన్ రాష్ట్రంలో జలోర్ జిల్లా సురాన గ్రామంలోని పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి ఇంద్రకుమార్ మేఘ్యాల్‌కు మంచినీటి దహం వేస్తె,పక్కనే ఉన్న కుండలోని నీరు తాగడాని ౖ జీర్ణించుకొలేని బ్రహ్మణీయ టీచర్ తీవ్ర క్రోదంతో కొట్ట ౖడంతో విదా ్యర్థి మృతి చెందాడన్నారు.దళితులపై సామాజిక వర్గాలపై దాడులు,దౌర్జన్యాలు హత్యలు వీటన్నింటిని సృష్టిస్తున్నదిగా కేంద్ర ప్రభుత్వమే బాద్యత వహించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిక్షపతి, ఐలయ్య, వెంకటేశ్వర్లు, అనీల్, వెంకటరత్నం, రామ్ భద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో...**

రాజస్ధాన్ రాష్ట్రంలో జలోర్ జిల్లా సురాన గ్రామంలోని పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి ఇంద్రకుమార్ మేఘ్యాల్ మృతికి కారకులైన ఉపాద్యాయురాలుని వెంటనే శిక్షించాలని నీరసిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలౌతున్న దేశంలో దళతులకు రక్షణ లేకుండా పొయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, సాగర్, శ్రీను, గౌతమ్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.







## మున్సిపల్ కార్మికుల
# బకాయిలు విడుదల చేయాలి



**తొర్రూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త**

మున్సిపాల్ కార్మికుల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కోత్తపల్లి రవి అన్నారు.బుధవారం తోర్రూర్ మున్సిపాలిటిలో పని చేస్తూన్న కార్మికుల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కమిషనర్ గుండె బాబు,ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు ఇతర ఆర్ధిక సమస్యలు ముఖ్యంగా సీజనల్ వ్యాధుల బారినపడి కార్మికులు వారి కుటుంబాలు ఆర్ధికంగా ఎన్నో కష్టాలు పడుతున్నారన్నారు.వారి సక్షేమం దృష్ట్యా మున్సిపాలిటి కార్మికులకు బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు.ఈఎస్ఐ సౌకార్యన్ని కలిగించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న తీరును మార్చుకోవాలన్నారు.సుప్రిం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,మున్సిపల్ కార్మికులకు వేలిముద్ర వేసే హజరు పద్దతిని అమలు చేసే అలోచన విరమించుకోవాలని ఆయన కోరారు,దినికి స్పందించిన కమీషనర్,ఛైర్మన్‌లు మాట్లాడుతూ వీలైనంత తోందరలో వేతన బకాయిలు అందిస్తామని,ఈఎస్ఐ సౌకార్యం కార్మికులందరికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ ఛైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,జయసింగ్,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ముందుంపల్లి వీరన్న,యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, యాకయ్య, వెంకన్న, నరసింహ, బద్రు, శేఖర్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ స్కూటీ ఢీకొని ఇద్దరి గాయాలు

**కాటారం, ఆగష్టు 24, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామెరకుంట సమీపంలో బుధవారం ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్, స్కూటీ ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. ఈఘటనలో స్కూటీపై వస్తున్న మల్హర్‌రావు మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బండారి రవీందర్, బండారి మల్లయ్యలకు ఇరువురు కాళ్లు విరిగాయి. క్షతగాత్రులను వెంటనే 108 సహయంతో భూపాలపల్లిలోని ఒప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదంలో గాయపడ్డవారు ఇంట్లో శుభాకార్యం ఉన్న నేపథ్యంలో దామెరకుంట సమీపంలోని గోదావరిలో పుణ్య స్నానం చేసి తిరిగి వస్తుండగా ఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.



# తొర్రూరు వార్త

## కోత్త సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కల్గి ఉండాలి



**పెద్దవంగర,ఆగష్టు 24,ప్రభాతవార్త**

కోత్త సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కల్గి ఉండాలని ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని బావోజీ తండా గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టేంట్స్,ఉపాధిహామి సిబ్బందులకు శిక్షన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకంలో కోత్త సాఫ్ట్‌వేర్ ఎన్ఐసి మీద ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ యంపివో జగధిష్,ఇంచార్జీ ఈసి సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## బదిలీ న్యాయమూర్తికి సన్మానం



**తొర్రూరు,ఆగష్టు 24,ప్రభాతవార్త**

తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి రమావత్ రాజ్‌కుమార్ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పోందడంతో బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. న్యాయవాదులు ప్రవీణ్‌రాజు, ప్రెమ్‌చందర్, వెంకన్న, మహేష్, మధుసుధన్, ప్రబాకర్ రెడ్డి, రఘూరాం రెడ్డి, శ్రీనివాస్, అశోక్‌లు పాల్గోని ఆయన సేవలను కొనియాడారు. గోదవారిఖని సీనియర్ సివిల్ జడ్జిగా పదన్నోతిపై బదిలీ అయ్యారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గౌస్, వెంకటేశ్, వెంకటేశ్వర్లు, కుమార్, యాకేందర్, కృపావతి, విజయ, ప్రవీణ్, సైదులు, భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టర్‌కు భవేశ్ మిశ్రాకు కృతజ్ఞతలు

**భూపాలపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయాలలో సిబ్బంది కూర్చోవడానికి కూర్చీ టేబుల్స్ మరియు ఫెల్స్ ఉంచడానికి బీరువాలు లేక ఇబ్బంది అవుతుందని యంపిడిఓలు కలెక్టర్‌కి విన్నవించుకోగా బుధవారం యంపిడిఓలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా చేతలు మీదుగా అందజేశారు. ఈసందర్భంగా యంపిడిఓల సంఘం తరపులన కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలపడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ టియస్ దివాకర, జెడ్పీ సిఈఓ యన్.శోభారాణి, డిఆర్‌డిఓ డి.పురుషోత్తం, యంపిడిఓల అధికారుల సంఘం అధ్యక్షులు పెద్ది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్ మరియు జిల్లాలోని అన్ని మండలాల యంపిడిఓలు పాల్గొన్నారు.



## మహాత్ముడి విగ్రహానికి విఆర్ఎల వినతి

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

విఆర్ఎల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గూడూరులో నిర్వహిస్తున్న ఆందోళన నేపథ్యంలో మండలానికి చెందిన విఆర్ఎలు బుధవారం వినూత్నంగా తమ నిరసనను వ్యక్తం చేసారు. సమ్మెలో భాగంగా తహసిల్ కార్యాలయం ముందు వారు చేపట్టిన రిలేదీక్షలు బుధవారం నాటికి 31వ రోజుకు చేరుకున్నాయి. శిబిరం వద్ద బైఠాయించిన విఆర్ఎలు ఆ తర్వాత అక్కడి నుండి పట్టణంలోని నెక్కొండ రోడ్డులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. విఆర్ఎలకు పేస్కేలు వర్తింప జేస్తామని సిఎం ఇచ్చిన హామీని జిఓ రూపంలో విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, ఇదే క్రమంలో సిఎం ఇచ్చిన మరికొన్ని హామీలు కూడా పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొంటూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ మనసు కరిగి విఆర్ఎల సమస్యల పట్ల స్పందించాలని వారు వినతిపత్రంలో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్‌తో పాటు మండల జెఎసి నాయకులు పాల్గొన్నారు.




## సబ్‌సెంటర్‌లను సందర్శించిన డిప్యూటిడిఎంహెచ్‌ఓ

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని తీగలవేణి, గాజులగట్టు సబ్‌సెంటర్లను డిప్యూటి డిఎంహెచ్ఓ అంబరీష బుధవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించి సబ్‌సెంటర్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో తీసుకోవాల్సిన జగ్రత్తలను సిబ్బందికి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణుల పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు కెసిఆర్‌పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం గుండెంగ శివారు గన్యశకృతండాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని అంబరీష సందర్శించారు. తండావాసులకు పలు సూచనలు చేసారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. శిబిరం ద్వారా తండాలోరి 92 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగిందని, 9 మంది నుండి రక్త నమూనాలు సేకరించి మలేరియా పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు శిబిర నిర్వాహకులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్‌నెస్‌సెంటర్ వైద్యుడు కిరణ్, హెచ్ఇ రాజు, సిహెచ్ఓ కృష్ణాజీ, ఎస్‌యుఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కన్నాయిగూడెం మండలంలో ఏటిడిఓ పర్యటన

### పాఠశాలలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### ములుగు వెలుగు యాప్ ద్వారా అటెండెన్స్ వేయాలి

*కన్నాయిగూడెం, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

కన్నాయిగూడెం మండలంలోని పలు పాఠశాలల్లో ఏటిడిఓ దేశీరామ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో



ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ఇటీవల పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి ఆయన మండలంలోని సర్వాయి జీపీ, వెంకట్రాజుపల్లి జీపీ, గంగూడెం జీపి పాఠశాలల్లో వెంటనే డిప్యూటే మీద ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. అనంతరం కన్నాయిగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి, అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలను సమర్ధవంతంగా నిర్వహిం చాలని తెలిపారు. ములుగు వెలుగు యాప్ ద్వారా అటెండెన్స్ వేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఏసిఎం రవీందర్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎస్ఎస్‌కే సొసైటీ చేయూత

*వేలేరు, ఆగష్టు 24, ప్రభాతవార్త*

మండలంలోని పీచర గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన ఎ స్ఎస్‌కే సొసైటీ చైర్మన్ డాక్టర్ బొల్లేపల్లి కృష్ణ ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు బుధవారం విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులకు రూ. 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీచర ఎంపీటీసీ జల్తారి సంపత్, దామెర నరేష్, రమేష్ అప్పని సంపత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర వాహన తనిఖీలు

*వెంకటాపురం(నూగూరు),ఆగస్టు24,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొండాపురం సమీపంలో ఎస్సై అశోక్ అద్వర్యంలో



భుధవారంనాడు ముమ్మర వాహన తనీఖీలు నిర్వహించారు సరైన వాహన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు అనుమానితులను అదుపులోకి తీసుకోని విచారించారు సరైన పత్రాలు లేకుంఅ వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు ఈకార్యక్రమంలో అయనతోపాటు ఆలుబాక క్యాంప్ సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గోన్నారు.

## వార్తకు స్పందన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు చెట్లు తొలగించిన అధికారులు

*నడికూడ,ప్రభాతవార్త:*

వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు ప్రమాదకరంగా ఉన్నాయని వార్తా పత్రికలో ప్రచురితం కావడంతో విద్యుత్ అధికారులు స్పందించారు. నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో గ్రామ మంచి నీటి బావి వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు చెట్లను తొలగించారు. పెన్సింగ్ కోసం ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు పంపించామని నడికూడ ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. గత సంవత్సరం నుండి మండల పరిదిలో ప్రమాదకరంగా ఉన్న 11 ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి ఎత్తుగా గద్దెలను నిర్మిం చామని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి రైతులకు ప్రమాదాలు జరగకుండా చూస్తామని నడికూడ ఏఈ రాజుకుమార్ తెలిపారు.






## ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణి

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

మండలంలోని గుండెంగ, రాంసింగ్‌తండా గ్రామపంచాయతిల పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం కింద మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లను బుధవారం లబ్దిదారులకు పంపిణి చేసారు. గ్రామంలో మొత్తం 10 కుటుంబాలకు పిఎం ఉజ్వల కింద గ్యాసు కనెక్షన్లు మంజూరు కాగా వాటిని ఆయా కుటుంబాలకు అందజేయడం జరిగిందని గుండెంగ సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి బానోతు భాస్కర్‌నాయక్‌లు తెలిపారు. ఉజ్వల పథకం ద్వారా అనేక నిరుపేద కుటుంబాల వారికి గ్యాస్‌కనెక్షన్లు ఉచితంగా పొందె అవకాశం లభించిందన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన బక్కి గోవర్ధన్ ఇటీవల మృతి చెందగా అక్కడి యంగ్‌ఇండియా సేవాసమితి ప్రతినిధులు ఆయన కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం అందజేసారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, మైదం రాజు, సెగ్నం కృష్ణ, సునీల్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌ను విజయవంతం చేయాలి

*గంగారం, ఆగస్టు 24, ప్రభాతవార్త*

ఈనెల 25న కొత్తగూడలో ఐటిడిఏ ఆధ్వర్యంలో చేపడుతున్న గిరిజన దర్బార్ (గ్రీవెన్స్)ను విజయవంతం చేయాలని గంగారం మండల పెసా కమిటీ అధ్యక్షుడు ఈక సురేందర్ కోరారు. కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల ఆదివాసీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో కొత్తగూడ కేంద్రంగా ప్రతి గురువారం ఈ గిరిజన దర్బార్‌ను నిర్వహించనున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని బావురుగొండ గ్రామపంచాయతి ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మూడు మండలాలలోని ప్రతి గూడెం నుండి ఆదివాసీలు తరలి వచ్చి తమ సమస్యలను విన్నవించే విధంగా ఆయా మండలాలల పెసా కమిటీల ప్రతినిధులు, మొబలైజర్లు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, కిరణ్, సమ్మయ్య, రాహుల్, ప్రియాన్ష్ పాల్గొన్నారు.

## గుడుంబా రవాణాదారుల బైండోవర్

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం ఇనుగుర్తి శివారులో బుధవారం రూట్‌వాచ్ చేస్తున్న సమయంలో ద్విచక్రవాహనాలపై గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ తెలిపారు. గుడుంబా రవాణా చేస్తున్న వారు నూనావత్ వీరన్న, వాంకుడోతు లచ్చుగా గుర్తించి వారి నుండి ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నిందితులిద్దరిని కేసముద్రం తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది బుచ్చయ్య, సుధాకర్, నరేష్, యుగంధర్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

## 30న సైన్స్ సెమినార్

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

జాతీయ సైన్స్ సెమినార్‌లో భాగంగా జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఈనెల 30న గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహిస్తున్నట్లు మండల ఆర్గనైజర్ అంగోతు ధర్మానాయక్ తెలిపారు. మండలంలోని అన్ని యాజమాన్యాల హైస్కూల్స్ నుండి 8,9,10వ తరగతి విద్యార్థులు ఈ సెమినార్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సెమినార్‌లో విద్యార్థులు బేసిక్ సైన్సెస్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్-ఛాలెంజెస్ అండ్ ప్రాస్పెక్ట్స్ అనే అంశంపై ఆరు నిమిషాల గడువులో తమ ప్రజంటేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆర్గనైజర్లుగా తనతో పాటు జి.శ్రీనివాస్, ఎండి పాషామియాలను అధికారులు నియమించినట్లు తెలిపారు. సైన్స్ సెమినార్ మండలంలో విజయవంతమయేలాగా ఆయా పాఠశాలల హెచ్ఎంలు విద్యార్థులను అధిక సంఖ్యలో తరలించాలని ధర్మానాయక్ కోరారు.

# కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు




**భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త**
జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని వెంకటేశ్వర మిని పంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ నియమ నిబంధనల మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరెండెంట్, అబ్జర్వర్‌లకు, పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 28న నిర్వహించే పరీక్షకు జిల్లాలో 4755 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నారని, ఇందు కోసం జిల్లా పరిధిలో 17 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు నిర్వహించటం జరుగుతుందని, ఎటువంటి అవాంతరాలు జరుగకుండా పరీక్ష నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ ఎంఎస్ మూర్తి, డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డి, జానీ నర్సింహులు, అజయ్, సతీష్ పాల్గొన్నారు.

## రాత పరీక్షకు ఏర్పాట్లు : ఎస్పి

**మహబూబాబాద్,ఆగష్టు 24,ప్రభాతవార్త**
కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లను పకడ్బందిగా పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ అన్నారు. బుధవారం పట్టణంలోని నందిని గార్డేన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ..జిల్లాలో కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యే 10190మంది అభ్యర్థులకు 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలకు నోడల్ అధికారిగా అడిషనల్ ఎస్పి యోగేష్ గౌతమ్‌తోపాటు మరో కొందరిని ప్రత్యేక అధికారులుగా ఉంటారన్నారు. ఈ నెల 28న పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు గంటముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైన పరీక్షహాల్‌లోకి అనుమతించేది లేదన్నారు.



# ఫామాయిల్ సాగుతో అధిక లాభాలు : ఎమ్మెల్యే

**ఖానాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త**
ఫామాయిల్ సాగుతో అధిక లాభాలను సాధించవచ్చని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖానాపురం మండలంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేసి స్వయంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి సాగును ప్రారంభించారు. నర్సంపేట నియోజకవర్గ రైతాంగంలో నూతనాద్యాయం మొదలు కానుందన్నారు. ఈ ప్రాంతంలో మొట్ట మొదటి సారిగా లా ధదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి చూపిన ప్రారంభించారు. గతంలో ఫీల్డ్ విజిట్ కొరకు ఖమ్మం జిల్లా వెళ్లిన నర్సంపేట నియోజక వర్గ ప్రజాప్రతినిధులు మరియు రైతులు, ఆయిల్ ఫామ్‌కు సంబంధించిన పూర్తి అవగాహన కల్పించిన వ్యవసాయ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు. అదే స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గ ప్రాంతంలో లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నర్సంపేట నియోజక వర్గంలో మొత్తం నాలుగు వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి చూపిన రైతాంగం. ప్రస్తుతం నర్సంపేట నియోజకవర్గంలో 2 కోట్ల, 26 లక్షల మొక్కలతో 1,379 రైతులు ప్రారంభించనున్న సాగు. 90% సబ్సిడీతో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించ తలపెట్టి తెల ంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా రైతులందరికీ వ్యవసాయ మరియు అర్టికల్చర్ శాఖల ద్వారా ఆయిల్ ఫామ్ పంట చేతికి వచ్చేంత వరకు పూర్తి స్థాయిలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించనుంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, ఆర్ఎస్ఎస్ తుంగబందం కన్వీనర్ వేజెల్ల కిషన్‌రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యుడు బొప్పిడి పూర్ణ, ఎంపిటిసిలు భోడ పూలు భారతి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మివెంకటరామ్‌నర్సయ్యతో పాటు ఖానాపురం మండల ప్రజా ప్రతినిధులు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, వ్యవసాయ మరియు ఆర్టికల్చర్ శాఖాధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.





# ఫార్మాసిస్టులు రోగులతో గౌరవంగా మాట్లాడాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

**ములుగు టౌన్, ఆగష్టు 24, ప్రభాతవార్త**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫార్మాసిస్టుల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ కోవిడ్ వాక్సినేషన్ 15 నుండి 17 సంవత్సరాల వయసు వారికి మొదటి డోసు, 12 నుండి 14 సంవత్సరాల వయసు వారికి రెండవ డోసు ఇవ్వాలని సూచించారు. వాక్సిన్ నిల్వలు, నిర్వహణను అప్డేట్ చేయాలని ఫార్మాసిస్టులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇతర మెడిసిన్ల నిల్వలు తక్కువ ఉన్నట్లయితే జిల్లాకు ఇండెంట్ రూపంలో పంపాలని తెలిపారు. కోల్డ్‌చైన్ మెయింటేన్ చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ, జిల్లా ఇమినేషన్ అధికారి డాక్టర్ విపిన్, దుర్గారావు, హెచ్ఈ సంపత్, విసిసిఎం మౌనిక, డివిఎల్ఎం స్వామి, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ వినోద్, ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఫార్మాసిస్టులు పాల్గొన్నారు.

# కళారూపాలను పరిరక్షించుకోవాలి



### - డీపీఆర్వో కలవల శ్రీనివాసరావు

**జనగామ టౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త:**
సమాజ చైతన్యానికి కళారూపాల ఆవశ్యకత ఎంతోఉందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కలవల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కెవి. రమణాచారి ఆధ్వర్యంలో కమిటీ పిలుపుమేరకు 22న ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డీపీఆర్వో శ్రీనివాసరావు జిల్లా జానపద కళాకారుల అధ్యక్షుడు ఊర సంపత్‌తో కలిసి కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా డీపీఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాకారుల ద్వారానే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో విస్తృత ప్రచారం జరుగుతున్నదన్నారు. నేటికీ ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో చేరుతున్నా ప్రచారానికి ప్రజలు నీరాజనం పడుతున్నారంటే జానపద కళాప్రదర్శన గొప్పదనం అన్నారు. ఏ కళారూపమైనా ఒక అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సంక్షిప్తంగా వివరించాలంటే కళారూపాలు తప్పనిసరి అని, ప్రస్తుత తరుణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా కాలాను గుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జానపద కళారూపాలకు వన్నె తగ్గలేదని, వాటికి ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అందుకు మనదేశ సంస్కృతి సాంప్రదాయాలు కారణమన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా జానపద కళాకారుల అధ్యక్షులు ఊరసంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మారపాక కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, స్టేషన్‌ఘన్‌పూర్ మండల కన్వీనర్ గోవింద్ భిక్షపతి, అనంతపురం రాజు, మహిళా కోలాటం సభ్యులు స్వర్ణ, రేణుక, లక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కేటికే 1వ గనిని సందర్శించిన అధికారులు

**భూపాలపల్లి, ఆగస్టు24, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిని బుధవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జీఎం బళ్లారి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ ఏజంట్ ఎన్ వెంకటేశ్వర్‌రావు, గనికి చెందిన మేనేజర్ వెంకట్‌రావు జీఎంకు స్వాగతం పలికి దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో గని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో రక్షణ అధికారి ఎస్ఎన్ పాండే, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాధన్ పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలుతున్నాయి... సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అధికారి డాక్టర్ వెంకటరమణ

**చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**
ప్రస్తుతం గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రభులుతున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో రోగులకు కావాల్సిన సేవలు, మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు వారి వైద్య సేవలతో పాట జాతీయ ఆరోగ్య కార్యక్రమాలనుసైతం సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా వారికి అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి దోమల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి దిలీప్, సిహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, స్టాఫ్ నర్సులు స్వరూపరాణి, మేమలత తదితరులు పాల్గొన్నారు.

